ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -103 శుక్రవారం 31 జులై 2026




# ఆంధ్ర నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ

## పత్తికొండ సమీపంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి నారా లోకేష్

**ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్: మంత్రి నారా లోకేష్**

**గత ప్రభుత్వ చర్యలతో పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోయిందని వ్యాఖ్య**

**పరిశ్రమలు తేవడం మా బాధ్యత.. కష్టపడటం యువత బాధ్యత**




**పత్తికొండ జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ప్రాధాన్యతగా మారిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈక్యూటీ, టీపీజీ వంటి ప్రతిష్టాత్మక గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని, **మిగతా 2లో...**

# రాజ్యసభలోనూ బిల్లు ఆమోదం

## రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే అమల్లోకి చట్టం

**గరిష్ఠంగా రూ.10 కోట్ల జరిమానా -జైలు శిక్ష, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ**

**ఎన్‌టీఏపై ప్రతిపక్షం విమర్శలు -సమగ్ర సంస్కరణలపై కొనసాగుతున్న డిమాండ్**



**న్యూఢిల్లీ,జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, పేపర్ లీక్‌లను అరికట్టడం లక్ష్యంగా తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026కు పార్లమెంట్ ఆమోదం లభించింది. ఇప్పటికే లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లుకు గురువారం రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. దీంతో రాష్ట్రపతి అంగీకారం లభించగానే ఇది చట్టంగా అమల్లోకి రానుంది. **మిగతా 2లో...**

# బీజేపీలో చేరకపోతే.. అంతు చూస్తామన్నారు

## సీజేపీ నేత దీప్కే సంచలన ఆరోపణలు

**ప్రధాని పదవిని మరొకరికి ఇచ్చి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారాలి.. మోదీకి సూచన**

**అమిత్‌షా ఆదేశాలతోనే విద్యార్థులపై దాడులు**

**ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్**

**విద్యార్థులపై వేధింపులను నిలిపివేయాలి**

**లేదంటే ప్రభుత్వాన్నే మార్చేస్తాం.. దీప్కే హెచ్చరిక**

**న్యూఢిల్లీ,జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
బీజేపీలో చేరకపోతే అంతుచూస్తామంటూ తనను బెదిరించారని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే సంచలన ఆరోపణలు చేశారు. తన స్వస్థలమైన మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో గురువారం **మిగతా 2లో...**



# పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

**ఎల్‌నినోపై ఇరు నేతల చర్చ**

**ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్న పవన్**



**అమరావతి, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం భేటీ అయ్యారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై చర్చించారు. సూపర్ ఎల్‌నినో, తద్వారా రాష్ట్రంలో నెలకొన్న సాగు నీటి సంక్షోభంపై రైతుల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు. రైతులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలన్నారు. **మిగతా 2లో...**

# ముగిసిన సమయం..

## జగన్,సీదిరి అప్పలరాజుల ములాఖత్ రద్దు

**శ్రీకాకుళం అంపోలు జైల్లో రిమాండ్‌లో ఉన్న సీదిరి అప్పలరాజు**

**సాయంత్రం 5 గంటలు దాటడంతో అనుమతి నిరాకరించిన జైలు అధికారులు**



**శ్రీకాకుళం జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
రోడ్డు ప్రమాదం కేసులో అరెస్టయి శ్రీకాకుళం అంపోలు జైల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైసీపీ అధినేత జగన్ ములాఖత్ చివరి నిమిషంలో రద్దయింది. ములాఖత్ కోసం జగన్ కు జైలు అధికారులు సాయంత్రం 5 గంటల వరకు సమయం ఇచ్చారు. అయితే జైలు వద్దకు జగన్ చేరుకునే సమయానికి నిర్ణీత గడువు **మిగతా 2లో...**

# ఉపాధ్యాయులదే భావితరం బాధ్యత

**నాణ్యమైన విద్యకోసంఏం చేయాలో మీరే చెప్పండి**

**ఒక్కో విద్యార్థిపై రూ.1.8 లక్షలు ఖర్చు చేస్తున్నా**

**తల్లిదండ్రులు ఎందుకు ప్రయివేటుకు పంపుతున్నారో ఆలోచించండి**

**టీచర్ల సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదే**

**ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయ బృందంతో**

**సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి**



**హైదరాబాద్ జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందనీ, దాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. వారిద్దరి బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామనీ, అదే సమయంలో ఉపాధ్యాయ సంఘాలు వారి కోసం కాకుండా విద్యార్థుల కోసం పోరాడాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఏనాడూ 1వ తేదీ జీతాలివ్వలేదని గుర్తు చేశారు. ఆ పరిస్థితిని తాము మార్చామన్నారు. ప్రభుత్వం కోసం పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలివ్వకపోతే అది పాలకుల వైఫల్యమేనని గుర్తించి, **మిగతా 2లో...**

# ఉత్తర భారత్ తరహాలో ఏపీలో బుద్ధిస్ట్ సర్క్యూట్..

## ఏపీలో బుద్ధిస్ట్ సర్క్యూట్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి

**ప్రముఖ బౌద్ధ క్షేత్రాలను కలుపుతూ సర్క్యూట్ రూపకల్పన**

**కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపిన మంత్రి కందుల దుర్గేశ్**

**ఉండ్రాజవరంలో రాష్ట్రంలోనే తొలి మైత్రేయ బుద్ధవిహార్ ప్రారంభం**



**అమరావతి, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాలను అనుసంధానిస్తూ త్వరలోనే 'బుద్ధిస్ట్ సర్క్యూట్'ను అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. ఉత్తర భారతదేశంలో ఉన్న తరహాలోనే ఏపీలో కూడా బుద్ధిస్ట్ సర్క్యూట్ ఏర్పాటుకు సహకరించాలని **మిగతా 2లో...**



# తెలంగాణ జలాశయాలకు పోటెత్తుతున్న వరద...

**తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు**

**ఉప్పొంగి ప్రవహిస్తున్న నదులు, వాగులు, వంకలు**

**జూరాల, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు ప్రాజెక్టులకు భారీగా వరద నీరు**

**హైదరాబాద్ జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధాన జలాశయాలకు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుండటంతో పాటు జూరాల, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు ప్రాజెక్టుల నీటిమట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జలపాతాలు, నదీ తీర ప్రాంతాల వద్ద పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. **మిగతా 2లో...**

# ఆంధ్ర నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ

**మొదటిపేజీ తరువాయి**

టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఏసీఎంఈ, వారీ వంటి ప్రముఖ భారతీయ దిగ్గజ సంస్థల తమ కార్యకలాపాలను ఇక్కడ విస్తరిస్తున్నాయని ఆయన వెల్లడించారు. పత్తికొండ సమీపంలోని హోసూరు వద్ద టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) అధ్వర్యంలో రూ.5,350 కోట్లతో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు గురువారం మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే ఈ ఒక్క ఏడాదిలోనే ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందని, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయత వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

**పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంపొందించాం**

"రాష్ట్రంలో 2024 జూన్ లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, పునరుత్పాదక ఇంధన రంగం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండేది. అంతకుముందు ఐదేళ్లలో కనీసం ఒక్క మెగావాట్ సామర్థ్యం గల ప్రధాన రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కూడా ప్రారంభించలేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేశారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతింది. ప్రపంచంలోని అనేక అతిపెద్ద ఇన్‌ఫ్రా, క్లైమెట్ ఫండ్స్ ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాయి. ఒకసారి దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్ధరించడం రాత్రికి రాత్రే సాధ్యంకాదు. పెట్టుబడిదారుల్లో మళ్లీ నమ్మకాన్ని పెంపొందిస్తూ వచ్చాం" అని పేర్కొన్నారు.

**ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో తొలిఅడుగు**

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024ను ప్రవేశపెట్టి విస్తృతమైన విజన్‌తో 160 గిగావాట్ల క్లీన్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని అన్నారు. సోలార్ మాడ్యూల్స్, సెల్స్ నుండి బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ట్రాన్స్ మిషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పోర్ట్స్, స్టోరేజీ సిస్టమ్స్.. ప్రపంచ స్థాయి తయారీ వరకు - మొత్తం క్లీన్ ఎనర్జీ సప్లయ్ చైన్ ను ఆంధ్రప్రదేశ్ లో నిర్మించాలని అనుకున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఇంధనాన్ని వినియోగించుకోవడమే కాకుండా, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు గ్లోబల్ ప్రొడ్యూసర్ గా మారాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ తెలిపారు.

**టాటా రెన్యువబుల్ ప్రాజెక్ట్.. మా విజన్ కు నిదర్శనం**

"టాటా రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ రూ. 5,750 కోట్ల పెట్టుబడితో, పత్తికొండలో 400 మెగావాట్ల సౌర విద్యుత్‌ను, అనంతపురం జిల్లా కనేకల్లులో 400 మెగావాట్ల పవన విద్యుత్‌తో కలిపి, 800 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుగా అవతరించబోతోంది. ఈ ఒక్క ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో దాదాపు 4,000 ఉద్యోగాలను కల్పిస్తుంది. 3,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో గల ఈ ప్రాజెక్టు ద్వారా 1,100 పైగా రైతు కుటుంబాలకు దాదాపు మూడు దశాబ్దాల పాటు స్థిరమైన కౌలు ఆదాయాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌పైనా, మా పరిపాలనపైనా విశ్వాసానికి ప్రతీక.

**టాటా గ్రూప్ తో మాకు ప్రత్యేకమైన అనుబంధం**

టాటా గ్రూప్‌తో మాకు దశాబ్దాల తరబడి అనుబంధం ఉంది. 1990లో నా తండ్రి చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్‌లో 'హైటెక్ సిటీ'ని నిర్మిస్తున్నప్పుడు, ఆయన దార్శనికతను నమ్మిన మొట్టమొదటి సంస్థలలో టిసిఎస్ ఒకటి. ఆ నమ్మకంతో కూడిన అనుబంధం నేటికీ కొనసాగుతోంది. 2024లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను కలిసి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ భిన్నంగా ఏమి చేయాలి అని అడిగాను. "వేగంపై దృష్టి పెట్టండి. పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాల కంటే జాప్యం వల్ల కలిగే నష్టమే ఎక్కువ," అని ఆయన చెప్పారు. మా ప్రభుత్వ విధానం కూడా సింపుల్, స్పీడ్, స్టేబిలిటీలో భాగం అయ్యింది. శంకుస్థాపన నుండి ప్రారంభోత్సవం వరకు ప్రభుత్వం మద్దతుగా నిలబడుతుందనే విశ్వాసం మేము పెట్టుబడిదారులకు కల్పిస్తున్నాం" అని అన్నారు.

**స్వచ్ఛ ఇంధనం ఎగుమతి చేస్తాం**

"భారతదేశంలోనే అత్యంత పొడవైన తీరప్రాంతం, సమృద్ధిగా పునరుత్పాదక వనరులు, ప్రపంచ స్థాయి ఓడరేవులు ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఎగుమతులకు భారతదేశపు ముఖద్వారంగా మారడానికి మాకు అవకాశం కల్పిస్తున్నాయి. అతి త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే స్వచ్ఛమైన ఇంధనాన్ని తీసుకువెళ్లే ఓడలు యూరప్, జపాన్, కొరియా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తాయి. క్లీన్ మాలిక్యులస్, గ్రీన్ ఫ్యూయల్స్, సాంకేతికతలను ఎగుమతులూ ఏపీ నుంచి చేసే స్థాయికి చేరతాం.

**సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కలిసి పనిచేయాలి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐఐటి తిరుపతి, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (ఆస్ట్రేలియా) సహకారంతో సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ టెక్నాలజీల కోసం ఏర్పాటు చేస్తున్న ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కలిసి పనిచేయాలని టాటా పవర్‌ను ఆహ్వానిస్తున్నాం. మనం కలిస్తే భారతదేశపు స్వచ్ఛ ఇంధన భవిష్యత్తును నిర్మించే ఇంజనీర్లు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలను తయారు చేయగలం. టాటా రెన్యువబుల్ ఎనర్జీ కార్యరూపం దాల్చడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

**సుజ్లాన్ కు ప్రత్యేక అభినందనలు**

దశాబ్దాలుగా, భారతదేశ పవన శక్తి రంగంలో సుజ్లాన్ అగ్రగామి పాత్ర పోషిస్తున్న సుజ్లాన్ పవన శక్తి ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగం కావడం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు గొప్ప బలాన్ని చేకూరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన విండ్ టర్బైన్‌లను అనంతపురంలోనే సుజ్లాన్ ఏర్పాటు చేసిన కేంద్రంలో తయారు కావడం ఏపీలో సమగ్ర పారిశ్రామిక వ్యవస్థ అభివృద్ధికి మరో నిదర్శనం. విండ్ టర్బైన్‌ల తయారీ, నిర్వహణలో యువతకు నైపుణ్య శిక్షణనిచ్చే కేంద్రాలను కూడా ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో దీర్ఘకాలిక భాగస్వామిగా నిలిచినందుకు సుజ్లాన్ యాజమాన్యం, బృందానికి కృతజ్ఞతలు.

**వజ్రాల నేల..బంగారంలాంటి ప్రజలు**

అశోకుడు పాలించిన గొప్ప నేల పత్తికొండ. పత్తికొండలో యువశక్తి అదిరిపోయింది. బంగారు గనులు ఉన్న ప్రాంతం ఇది, బంగారం లాంటి ప్రజలు ఉన్న నేల ఇది. జొన్నగిరి గోల్డ్ ఇప్పుడు ఏపీకే బ్రాండ్. పత్తికొండ బంగారం గురించి ఇప్పుడు ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ నేలలో వజ్రాలు దొరుకుతాయి, వజ్రాల లాంటి యువకులు ఇక్కడ ఉన్నారు. పెరవలి రంగనాథ స్వామి ఆలయం, పత్తికొండ సాయిబాబా ఆలయం ఉన్న పుణ్య భూమి పత్తికొండ" అని మంత్రి పేర్కొన్నారు.

**కర్నూలు ప్రజల అభిమానం మరువలేను**

"ఉమ్మడి కర్నూలు జిల్లా అంటే నాకు ఇష్టం. నేను పాదయాత్రలో వచ్చినప్పుడు ప్రజలు చూపిన ప్రేమ ఎప్పటికి మర్చిపోలేను. నేను 45 రోజులు, 14 నియోజక వర్గాల్లో పాదయాత్ర చేసాను. నాకు కర్నూలు జిల్లా ప్రజల సమస్యలు తెలుసు, కష్టాలు, వలసలు నేను చూశాను. నేను పత్తికొండ వచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం నన్ను అడ్డుకోవడానికి 1000 మంది పోలీసులను పంపింది. పత్తికొండ ప్రజలు నాకు మద్దతుగా నిలిచారు. అందుకే మీ రుణం తీర్చుకుంటున్నా. ఉమ్మడి కర్నూలు జిల్లా అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నా. గౌరవ ముఖ్యమంత్రి గారు, నేను, మంత్రి టిజి భరత్ ప్రపంచం మొత్తం తిరిగి రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకొస్తున్నాం. కర్నూలు జిల్లాకు కూడా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. పరిశ్రమలు తీసుకురావం మా బాధ్యత. కానీ కష్టపడి పనిచేయాల్సిన బాధ్యత యువకులపై ఉంది. కష్టం, ప్రతిభ రెండూ ఉండాలి. అప్పుడే కంపెనీలకు నమ్మకం వస్తుంది" అని అన్నారు.

**ఇండస్ట్రీ కనెక్ట్ తో నైపుణ్యాభివృద్ధి**

"నాకు ఒక వింత పరిస్థితి ఎదురవుతోంది. మేము కంపెనీ పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం, మీ దగ్గర స్కిల్ ఉన్న యూత్ ఉన్నారా అని కొంతమంది పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. అందుకే ఇప్పుడు ఐటిఐలని ఇండస్ట్రీతో కనెక్ట్ చేస్తున్నాం. ఒక్కో ఐటీఐని ఒక్కో కంపెనీకి అటాచ్ చేస్తున్నాం. ఇండస్ట్రీకి కావాల్సిన విధంగా యూత్ ని సిద్ధం చేస్తున్నాం. మొన్నే శ్రీసిటీలో యూనివర్సిటీని ప్రారంభించాను. ఇది ఇండియాలోనే నేర్చుకోండి - సంపాదించండి గ్రాడ్యుయేట్ అవ్వండి మోడల్‌లో నిర్వహించే తొలి యూనివర్సిటీ. మూడు నెలలు క్లాస్ రూములో, 8 నెలలు ఇండస్ట్రీ లో వర్క్. చదువుకుంటూనే సంపాదిస్తారు. చదువు పూర్తయ్యేసరికి ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలు సంపాదిస్తారు" అని లోకేష్ వ్యాఖ్యానించారు.

**దేశానికి నాయకత్వం వహించే ఏపీని నిర్మిద్దాం**

'టాటా' అనే పేరు ఎల్లప్పుడూ నమ్మకం, నిజాయితీ, దేశ నిర్మాణం, ఆవిష్కరణలకు మారుపేరుగా నిలిచిందని లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో టాటా బంధం చాలా బలీయమైనదని అన్నారు. ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, రైతులు, ప్రజలు కలిసి క్లీన్ ఎనర్జీ, పరస్పర విశ్వాసం, భాగస్వామ్య స్ఫూర్తితో కూడిన సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని అన్నారు. భారతదేశానికి దిశానిర్దేశం చేసే ఆంధ్రప్రదేశ్‌ను, స్వచ్ఛ ఇంధన రంగంలో ప్రపంచానికే నాయకత్వం వహించే భారతదేశాన్ని మనం కలిసి నిర్మిద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టాటా పవర్ సిఇఓ & ఎండి ప్రవీర్ సిన్హా, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ సిఇఓ & ఎండి సంజయ్ బంగా, సుజలాన్ వైస్ చైర్మన్ గిరీష్ తంతి, భారీ పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కె.ఇ. శ్యామ్ బాబు, జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, టాటా పవర్, సుజ్లాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యసభలోనూ బిల్లు ఆమోదం

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. చర్చ సందర్భంగా ప్రభుత్వం, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడీ వాదనలు జరిగాయి. పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికే ఈ సవరణలు తీసుకొచ్చామని ప్రభుత్వం స్పష్టం చేసింది. భారీ జరిమానాలు, ప్రత్యేక కోర్టులు, వేగవంతమైన విచారణలతో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపింది. ఈ సవరణల ప్రకారం పేపర్ లీక్‌లకు పాల్పడిన వారిపై గరిష్ఠంగా రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జైలు శిక్షతో పాటు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తి చేసే నిబంధనలను కూడా చేర్చారు. పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడే ముఠాలపై మరింత కఠినంగా వ్యవహరించేందుకు ఈ మార్పులు ఉపయోగపడతాయని ప్రభుత్వం పేర్కొంది. 2024లో తీసుకొచ్చిన చట్టం అమలులో వచ్చిన అనుభవాల ఆధారంగానే ఈ సవరణలు రూపొందించినట్లు జితేంద్ర సింగ్ తెలిపారు. ఆ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. పేపర్ లీక్‌ల కారణంగా ఆత్మహత్యల సంఖ్య కూడా తగ్గిందని సభకు వివరించారు. అయితే ప్రతిపక్షం మాత్రం బిల్లుపై విమర్శలు గుప్పించింది. కేవలం శిక్షలు పెంచడం సరిపోదని, పరీక్షల నిర్వహణ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు అవసరమని డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపైనా ప్రశ్నలు లేవనెత్తింది. మరోవైపు విద్యార్థుల ప్రయోజనాల కోసం కేంద్రం వేగంగా చర్యలు తీసుకుందని అధికార పక్షం పేర్కొంది. మాజీ విద్యాశాఖ మంత్రి రాజీనామా, నందన్ నీలేకని నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించడం వంటి చర్యలను ప్రస్తావించింది.

# పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

**మొదటిపేజీ తరువాయి**

సంక్షోభ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణపై దృష్టి సారించాలని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు నిమ్మలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

నీటి విడుదలతో పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట రైతులకు సాగునీటి సమస్యకు ఊరట లభించిందని పవన్ అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాలువల్లో పూడిక తొలగింపు, నీటి గట్టుల లీకేజీల నివారణపై దృష్టి సారించాలన్నారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని నిమ్మల ఆకాంక్షించారు.

## తెలంగాణ జలాశయాలకు పోటెత్తుతున్న వరద.

**మొదటిపేజీ తరువాయి**

వివిధ జలాశయాల ప్రస్తుత పరిస్థితి వివరాలు:

జూరాల ప్రాజెక్టు (మహబూబ్‌నగర్):

ఇన్‌ఫ్లో: 91,000 క్యూసెక్కులు. ఔట్‌ఫ్లో: 81,695 క్యూసెక్కులు (10 గేట్లు ఎత్తివేత).

నీటిమట్టం: గరిష్ఠంగా 318.516 మీటర్లకు గాను ప్రస్తుతం 317.35 మీటర్లకు చేరింది.

నీటి నిల్వ: పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.371 టీఎంసీలు నమోదైంది. ఎగువ, దిగువ విద్యుత్ కేంద్రాల్లోని 11 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి:

ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం నీటిమట్టం 27.4 అడుగులకు చేరడంతో తీరప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (నిజామాబాద్):

ఇన్‌ఫ్లో: 6,250 క్యూసెక్కులు.

నీటిమట్టం: పూర్తిస్థాయి 1091 అడుగులకు గాను ప్రస్తుతం 1065 అడుగులు ఉనంది. 80 టీఎంసీల సామర్థ్యానికి గాను 16 టీఎంసీల నిల్వ ఉంది.

నిజాంసాగర్ ప్రాజెక్ట్ (నిజామాబాద్):

ఇన్‌ఫ్లో: 3,935 క్యూసెక్కులు.

నీటిమట్టం: పూర్తిస్థాయి 1405 అడుగులకు గాను ప్రస్తుతం 1395.83 అడుగులకు చేరింది. 17.802 టీఎంసీల సామర్థ్యానికి గాను 7.146 టీఎంసీల నీరు నిల్వ ఉంది (గత ఏడాది ఇదే సమయానికి 4.622 టీఎంసీలుగా ఉంది).

సింగూరు ప్రాజెక్టు (సంగారెడ్డి):

ఇన్‌ఫ్లో: 517 క్యూసెక్కులు. ఔట్‌ఫ్లో: 470 క్యూసెక్కులు.

నీటి నిల్వ: 29.9 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 4.249 టీఎంసీల నీటి నిల్వ నమోదైంది

# బీజేపీలో చేరకపోతే.. అంతు చూస్తామన్నారు

**మొదటిపేజీ తరువాయి**

మీడియాతో మాట్లాడారు. "సీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం నిర్వహించిన సమయంలో.. బీజేపీలో చేరాలంటూ నాపై నిరంతరం ఒత్తిళ్లు వచ్చాయి. లేదంటే నాతోపాటు, నా కుటుంబం అంతు చూస్తామని బెదిరించారు"అని దీప్కే బయటపెట్టారు. దేశంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వారు తనలాంటి ఓ విద్యార్థిని అలా బెదిరించడం సిగ్గుచేటన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపైనా విమర్శలు కురిపించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తుండడాన్ని ఏద్దేవా చేశారు. "ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్రభావశీలిగా (ఇన్‌ఫ్లూయెన్సర్) బాగా రాణిస్తున్నారు. ఆయన ప్రధాని కుర్చీని ఖాళీ చేసి, పూర్తిస్థాయి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారిపోవాలి. దేశాన్ని పాలించే అధికారం మరో నాయకుడికి అప్పగించాలి"అని దీప్కే సూచించారు. ఇక, ఆందోళనను విరమించిన తర్వాత కూడా విద్యార్థులకు వేధింపులు కొనసాగుతున్నాయంటూ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనల్లో పాల్గొన్న వారిని రాష్ట్ర ప్రభుత్వాలు వేధిస్తున్నాయని.. ఈ చర్యలను ఆపకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. "విద్యార్థులు ఉగ్రవాదులు కారు. వారు మన దేశ భవిష్యత్. దేశ భవిష్యత్ ఇబ్బందుల్లో పడితే చూస్తూ ఊరుకోం. ప్రభుత్వాన్నే మార్చేస్తాం. వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతాం"అని అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జ్, పెల్లెట్ గన్లను వాడడం వెనుక అమిత్‌షా ప్రమేయం ఉందని దీప్కే ఆరోపించారు. ఢిల్లీ పోలీసులు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కిందే పనిచేస్తారని, విద్యార్థులపై దాడులకు ఆదేశాలిచ్చిన అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తీవ్రవాదులపై ఉపయోగించే ఆయుధాలు, ఏకే47లను విద్యార్థులపై ప్రయోగించారని, ఈ దాడిలో పలువురు విద్యార్థులు కంటిచూపు కూడా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యా మంత్రి పదవిని ప్రహ్లాద్ జోషికి అప్పగించడంపైనా స్పందించారు. రేపిస్టులను ఆహ్వానించే వ్యక్తిని విద్యామంత్రిగా నియమిస్తున్నారంటూ.. బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ రేపిస్టులు, నేరగాళ్లకు మద్దతుగా నిలుస్తోందని తీవ్రమైన విమర్శ చేశారు. బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగన రనౌత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆమెను తానొక సీరియస్ రాజకీయ నేతగా చూడడం లేదన్నారు. 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు, 2026' పేపర్‌లీక్‌కు కారకులైన నిందితులను శిక్షించడానికే పరిమితమైంది తప్పించి, అసలు పేపర్‌లీక్‌ను నివారించడంపై దృష్టి పెట్టలేదని సీజేపీ అధికార ప్రతినిధి అశుతోష్ రంకా విమర్శించారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే, మళ్లీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయులదే భావితరం బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

సరిదిద్దామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ కోసం పూర్తిగా అంకితం కావాలని ఆకాంక్షించారు. ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో ఇటీవల పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో గురువారం హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా తనను వైదొలగాలని కొందరు కోరుతున్నారనీ, అయితే దానికిగల కారణాలు కూడా వారే చెప్పాలన్నారు. "విద్యార్థులకు నర్సరీ నుంచి ఇంటర్ వరకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ ఇస్తున్నందుకా?, టీచర్ల నియామకాలు, పదోన్నతులు నిర్వహించినందుకా?, ఐటీఐలను ఏటీసీలుగా మార్చి, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినందుకా?.. ఎందుకు నేను రాజీనామా చేయాలో చెప్పాలి" అని అడిగారు. తాను విద్యాశాఖను జిజ్ఞాసతో దగ్గర పెట్టుకున్నానని చెప్పారు. ఎల్‌కేజీ పిల్లలకు ఓట్లు ఉండవని చమత్కరించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా రెవెన్యూ, ఆర్థిక, సాగునీరు వంటి కీలక శాఖలు తన వద్ద లేవని అన్నారు. భవిష్యత్ తరాన్ని ఉత్తమంగా, ఉన్నతంగా తీర్చిదిద్దడమే ఆ శాఖ మంత్రిగా తన బాధ్యత అని స్పష్టంచేశారు.

**డిసెంబర్‌లోగా విద్యాభివృద్ధి నివేదిక ఇవ్వండి**

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఇంకా ఏం చేయాలో సూచించాలని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కోరారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఏం చేస్తే బాగుంటుందో డిసెంబరులోగా నివేదిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలాన్ని ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సమాజంలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు విద్య పునాదిగా పని చేస్తుందన్న తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వ్యాఖ్యలను సీఎం గుర్తు చేశారు. అందుకే విద్య రంగానికి, కరువును పారదోలేందుకు సాగునీటిపారుదలకు నెహ్రూ ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. ఆయన దూరదృష్టితోనే నేడు తెలంగాణ 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేయగలిగిందని తెలిపారు. హరిత విప్లవం, పంచవర్ష ప్రణాళికలు తెచ్చిన నాయకులు ఎవరో ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు.

**నాటి గురుకులాలే నేటి 'నవోదయాలు'**

మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు ఏర్పాటు చేసిన గురుకులాలే నేటి నవోదయ విద్యాలయాలకు స్ఫూర్తి అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆనాటి నాయకులు తెచ్చిన సంస్కరణలతో విద్య అందిందనీ, ఆకలి తీరిందని వివరించారు. కానీ నేటి ప్రపంచంతో పోటీ పడాలంటే అది సరిపోదని తెలిపారు. ప్రతీ పేదవాడిని ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దాలనీ, నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందిచడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఆ దిశగా తెలంగాణను తీర్చి దిద్దే ప్రతినిధులు ఉపాధ్యాయులేనని అన్నారు. వెనకబాటుతనానికి ఆస్తులు, అంతస్తులతో సంబంధం లేదనీ, విద్య లేకపోవడమే అసలైన వెనకబాటుతనమని ముఖ్యమంత్రి తెలిపారు.

**విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి**

ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.1.8 లక్షలు ఖర్చు చేస్తున్నాడ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేటు స్కూళ్లకే ఎందుకు పంపుతున్నారో ఆలోచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తల్లిదండ్రులు ఒక్కో పిల్లవాడిపై ఏడాదికి సుమారు రూ.50 వేలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అయితే తమ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా ఈ యేడాది సర్కారు బడుల్లో లక్ష మంది విద్యార్థులు అదనంగా చేరారని చెప్పారు. విద్యతోపాటు నైపుణ్యాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇంగ్లీష్ ఒక్కటే ముఖ్యమనుకుంటే చైనా ప్రపంచాన్ని ఎలా శాసిస్తోంది? అని సీఎం ప్రశ్నించారు.

# ముగిసిన సమయం..

**మొదటిపేజీ తరువాయి**

ముగిసిపోయింది. సమయం దాటిన తర్వాత కూడా అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరగా, జైలర్ ఉన్నతాధికారులతో సంప్రదించారు. జైలు నిబంధనల ప్రకారమే నడుచుకోవాలని, సాయంత్రం 5 గంటల దాటిన తర్వాత ఎలాంటి ములాఖత్‌కు అనుమతి లేదని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. జైలు నిబంధనల దృష్ట్యా అధికారుల నుంచి అనుమతి లభించకపోవడంతో జగన్, సీదిరి అప్పలరాజుల ములాఖత్ రద్దయింది. అనంతరం జైలు ప్రాంగణం వద్దే వేచి ఉన్న అప్పలరాజు కుటుంబ సభ్యులను జగన్ కలిసి పరామర్శించారు.

## ఉత్తర భారత్ తరహాలో ఏపీలో బుద్ధిస్ట్ సర్క్యూట్..

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో బుధవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, బుద్ధగయ తరహాలో రాష్ట్రంలోనే తొలిసారిగా కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన 'మైత్రేయ బుద్ధవిహార్'ను ఆయన ప్రారంభించారు. ఈ బుద్ధవిహార్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభించేలా, దీనిని ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆదుర్రు, బావికొండ, తొట్లకొండ, అమరావతి, నాగార్జునకొండ, ఘంటసాల, ఉండ్రాజవరం వంటి బౌద్ధ క్షేత్రాలను కలుపుతూ ఈ సర్క్యూట్‌ను రూపొందిస్తామని మంత్రి దుర్గేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలంక నాగానంద ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు బోదగమా ఛాందిమా తెరో బౌద్ధ పతాకాన్ని

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## -టీడీపీ నేతలు -రెండేళ్ల నమ్మకం - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం





**ఎమ్మిగనూరు, జులై, 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నందవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ధర్మపురం గోపాల్, టీడీపీ మండల నాయకుడు రైస్ మిల్ నారాయణరెడ్డి పేర్కొన్నారు.
నందవరం మండలం హాలహర్వి గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.
సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నేతలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించి, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా అవగాహన కల్పించారు.
ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎర్రన్న, క్లస్టర్ కో-ఇన్‌చార్జి నాగరాజు, టీడీపీ మండల కార్యదర్శి ప్రభుదాసు, బూత్ కన్వీనర్లు రాఘవేంద్ర, హరికృష్ణ, నాయకులు జగన్నాథ్ రెడ్డి, గోవిందు, సురేష్, చిన్న దావీదు, రాగప్ప, ఎర్రం నాయుడు, కాసిం, ఏసేపు, యంకన్న, బుడ్డ రంగన్న, ఆంధ్రయ్య, ఉరుకుందు, జి. దుబ్బన్న, వెంకటరాముడు, కార్పెంటర్ కాజా, బోయ రవి, టైలర్ మాబు, రామకోటి, వెంకటేష్, గాలి సంసోను, కల్లు గోవిందు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ నుండి ఉమ్రా యాత్రకు వెళ్ళే యాత్రకుల కోసం శిక్షణ శిబిరం ఏర్పాటు.

**ఆళ్లగడ్డ జులై 30 రిపబ్లిక్ న్యూస్**
అల్ హాఫీజ్ హజ్ మరియు ఉమ్రా ట్రావెల్స్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఆళ్లగడ్డ కొత్త మసీదు అనగా గౌసియా మసీద్ ఇమామ్ హాఫీజ్ మహమ్మద్ నయముల్లా ఆధ్వర్యంలో ఆగస్టు మూడవ తేదీన ఆళ్లగడ్డ ఈద్గా నుండి దాదాపు 25 మంది వివిధ ప్రాంతాల నుండి ఉమ్రా యాత్రకు వెళ్లే ఉమ్రాయాత్రికుల కోసం ఉమ్రా శిక్షణ శిబిరం నేడు ఆళ్లగడ్డలోని కొత్త మసీదు అనగా గౌసియా మసీద్ లో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ బాషా, గౌసియా మసీదు ప్రెసిడెంట్ ఇండియన్ గ్యాస్ బాషా, కార్యదర్శి ఖాదర్ బాషా, ధార్మిక పండితులు హాఫీజ్ కమల్, గౌస్, మహబూబ్ వలి, ఇర్షాద్, ఉస్మాన్, సద్దాం, అబ్దుల్ రహమాన్, అబ్దుల్ కరీం హుస్సేన్, షరీఫ్, నిజాముద్దీన్, దావూద్ మరియు స్టూడెంట్ అక్బర్ మసీదు మోసం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్రా యాత్రికులను ఉద్దేశించి నిర్వాహకులు హాఫీజ్ మహమ్మద్ నయముల్లా సందేశానిస్తూ ముస్లిం సోదరులకు ఉమ్రా యాత్ర పవిత్రమైనదని తెలుపుతూ మక్కా నగరంలోని అల్లా గృహం కాబాను సందర్శించి ప్రార్థన చేయడం మహోన్నతమైనదని సృష్టికర్త అయిన అల్లా మార్గంలో సన్మార్గంలో ప్రవక్త జీవన విధానంలో జీవించడం సంకల్పం చేసుకొని మంచి మార్గంలో నడవడమే ఉమ్రా యాత్ర యొక్క ముఖ్య లక్షణం అని సర్వోన్నతుడైన అల్లాతో రాజి కావడం విధేయుడుగా బతకడం ఉమ్రా యాత్ర యొక్క సంకల్పం అన్నారు. ఈ సందర్భంగా ఉమ్రా యాత్రికులకు ధార్మిక పండితులు బ్యాగులను పంపిణీ చేయడం జరిగినది.





# ఏ పీ సి సి అధ్యక్షురాలు వై. ఎస్. షర్మిలరెడ్డి ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు.

**ఆళ్లగడ్డ జులై 30 రిపబ్లిక్ న్యూస్.**



ఈరోజు ఉదయం ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీసీసీ ప్రెసిడెంట్ వై. ఎస్.షర్మిలా రెడ్డి అనారోగ్య కారణంగా బాధ పడుతూ ఉండటంతో ఆమె త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తేవడానికి, షర్మిలరెడ్డి ముందుండి కాంగ్రెస్ పార్టీని నడిపించాలని కోరుకుంటూ ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు కులమతాలకు అతీతంగా సర్వ మత ప్రార్థనలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది .ఈ ప్రార్థనలలో పండిత్ శంకర్ శాస్త్రి, ఫాదర్ జీవ రత్నం,అలాగే హాఫిజ్ మహమ్మద్ గౌస్ లతో పూజలు, ప్రార్థనలు, దువాలు,చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బరగొండ్ల హుస్సేన్ భాషా, ఏపీ స్టేట్ సెక్రటరీ మైనార్టీ నాయకుడు శంసులహక్ ,ఆళ్లగడ్డ టౌన్ ప్రెసిడెంట్ సుధీర్, ఆళ్లగడ్డ మండల ప్రెసిడెంట్ హసన్ గోల్డ్, ఎస్సీ సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెస్లీ, నంద్యాల జిల్లా సెక్రెటరీ అత్తర్ రఫీ,వీరారెడ్డి పల్లె నాయకులు శీను, రంసుద్దీన్,రమణ తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్ ఎల్ ఏ.భూమా అఖిల ప్రియ ఎన్నికల హామీల అమలు పై ప్రశ్నించిన భూమా కిషోర్ రెడ్డి.

**ఆళ్లగడ్డ జులై 30 రిపబ్లిక్ న్యూస్**




గురువారం ఉదయం భూమా కిషోర్ రెడ్డి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో కూటమి పార్టీలకు చెందిన ఎమ్ ఎల్ ఏ లు అందరూ ప్రజా సమస్యలు పట్టించు కోకుండా అవినీతిలో మునిగి పోయారని అది ఆళ్లగడ్డ లో ఇంకా ఎక్కువ అవినీతి జరుగుతోందని ఎమ్ ఎల్ ఏ భూమా అఖిల ప్రియ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని వాటిలో ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. గేట్లు ఎత్తి వేస్తామని, టోల్ గేట్లు తగ్గిస్తామని చెప్పారని ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని అహోబిలం దేవస్థానం లో గుండు కొట్టించు కోవడానికి అధికారులు 10రూపాయల టికెట్ ఇస్తారని కానీ 150రూపాయలు వసూలు చేస్తున్నారని, టోల్ గేట్ 150రూపాయలు వసూలు చేస్తున్నారని మరి ఈ మొత్తం ఎవరికీ పోతుందో తెలియాలని అన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరానికి 3 సిలెండర్లు ఫ్రీగా ఇస్తామని అన్నారని మరి కూటమి ప్రభుత్వం ఎర్పడి ఇప్పటికి రెండు సంవత్సరాలు అవుతోందని మరి ఆరు సిలెండర్లు.ఈరాష్ట్రం లో ఎవరికీ ఫ్రీగా ఇచ్చారో చూపించాలని ఒక్కరికైనా ఫ్రీగా ఇచ్చారా అంటూ నిలదీశారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇసుక ఫ్రీ అంటున్నాడని కానీ ఆళ్లగడ్డ లో మాత్రం ట్రాక్టర్ ఇసుక 7వేలు అమ్ముతున్నారని మరి ఈ డబ్బు అంతా ఎవరి జేబులోకి పోతోందని ప్రశ్నించారు. మన ఎమ్ ఎల్ ఏ భూమా అఖిల ప్రియ మరి ఆళ్లగడ్డ లో ఏం అభివృద్ధి చేసిందని, ఏ ఎన్నికల హామీ నెరవేర్చరణి డోర్ టు డోర్ కార్యక్రమం అంటూ ప్రజల మధ్యకు వస్తున్నారని భూమా కిషోర్ రెడ్డి నిలదీశారు.

# అంగన్‌వాడి చిన్నారి చేతిపై వాతలు..

## --తల్లిదండ్రుల ఆందోళన



**ఎమ్మిగనూరు, జులై, 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** పట్టణంలోని ఓ అంగన్‌వాడి కేంద్రంలో చదువుతున్న రెండేళ్ల బాలుడి చేతిపై వాతలు కనిపించడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. ఎమ్మిగనూరు పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన శంకర్ తన రెండేళ్ల కుమారుడిని స్థానిక 44వ అంగన్‌వాడి కేంద్రానికి ప్రతిరోజూ పంపిస్తున్నట్లు తెలిపారు. గత వారం బాలుడు ఇంటికి వచ్చిన తర్వాత అతని చేతిపై మూడు వాతలు కనిపించాయని, దీనిపై అంగన్‌వాడి కార్యకర్తను ప్రశ్నించగా తమకు ఈ విషయం తెలియదని సమాధానం ఇచ్చారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.పిల్లల భద్రతపై పూర్తి శ్రద్ధ వహించాల్సిన అంగన్‌వాడి కేంద్రంలో ఈ ఘటన ఎలా జరిగిందనే విషయంపై తమకు స్పష్టత లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారి చేతిపై గాయాలు ఎలా అయ్యాయో విచారణ చేసి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.ఈ ఘటనపై అంగన్‌వాడి సిబ్బంది లేదా సంబంధిత అధికారుల అధికారిక వివరణ అందాల్సి ఉంది.

# ఖరీఫ్ పంటల పరిస్థితిపై సీపీఐఏపీ రైతు సంఘం క్షేత్రస్థాయి పరిశీలన

**ఆగస్టు 1న జిల్లావ్యాప్తంగా నాలుగు బృందాలతో పంటల పరిశీలన**

**రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య వెల్లడి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 30)**



ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటల పరిస్థితిని అంచనా వేసేందుకు సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 1న జిల్లావ్యాప్తంగా ప్రత్యేక పంటల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో తగినంత వర్షాలు లేకపోయినా రైతులు విత్తనాల సమయం దాటిపోతుందనే ఆందోళనతో జిల్లాలో విస్తారంగా పత్తి, వేరుశనగ, కంది, జొన్న, సజ్జ తదితర పంటలను సాగు చేశారని పేర్కొన్నారు. అయితే గత 50 రోజులుగా వర్షాలు కురవకపోవడంతో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఫలితంగా మొలక దశలోనే పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంటల సాగు కోసం రైతులు ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఖర్చులపై భారీగా పెట్టుబడులు పెట్టి ప్రస్తుతం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో రైతులను కలుసుకుని పంటల పరిస్థితిని పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.పంటల పరిశీలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని బి. గిడ్డయ్య పిలుపునిచ్చారు.

# నదులు, వాగుల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

**పర్యావరణ కాలుష్య నియంత్రణకు జరిమానాల హెచ్చరిక - నదుల వంతెనల వద్ద జాలి ఏర్పాటుకు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 30)**
నగరంలోని నదులు, వాగులు, కాలువల్లో చెత్త, నిర్మాణ వ్యర్థాలు, ఇతర మలినాలను వేయడం ద్వారా పర్యావరణాన్ని కలుషితం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.పాత కల్లూరు సమీపంలోని వక్కెర వాగులో చేపడుతున్న వ్యర్థాల తొలగింపు పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం సుంకేసుల రోడ్డు మామిదాలపాడులో ప్రతిపాదిత డిస్పోజల్ డ్రైన్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి భూయజమానులతో చర్చించారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ నిర్వాహకులు సామాజిక బాధ్యతతో ప్రజాహిత కార్యక్రమాలకు సహకరించాలని సూచించారు.తదుపరి బాలాజీ నగర్, చెన్నమ్మ సర్కిల్, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్, పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి అక్కడి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదులు, వాగులు, కాలువల్లో వ్యర్థాలను వేయడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. నగర ప్రజలు చెత్తను నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే వేయాలని, ఎక్కడపడితే అక్కడ పారవేయరాదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి జలవనరుల్లో వ్యర్థాలను వేస్తే మున్సిపల్ చట్టాల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వర్షాకాలంలో కాలువలు, డ్రైనేజీలు నిరంతరాయంగా ప్రవహించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు తొలగించాలని, పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. నగరంలోని నదులపై ఉన్న అన్ని వంతెనల వద్ద ఎవరూ చెత్త వేయకుండా ప్రత్యేక జాలీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసన్, టీపీఈ వరుణ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవి, కుర్మయ్య, ఎంజల్ ప్రణీత, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.






# రూ.320 కోట్లతో అభివృద్ధి అందించాం

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ -సంక్షేమ విజయాల పోస్టర్లు ఆవిష్కరణ**

**ఎమ్మెల్యే సునీతమ్మతో డీఎస్పీ మర్యాదపూర్వక భేటీ**

**అనంతపురం/రాప్తాడు సంక్షేమం, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
నియోజకవర్గంలో రెండేళ్లలో రూ.320 కోట్లతో అభివృద్ధికార్యక్రమాలు చేపట్టామని, వాటితో పాటు అర్హులకు సంక్షేమ పథకాలను అందించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత మంచినీరు అందిస్తున్నామని, అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధికి సంబంధించి ఒక ప్రచార నివేదికను సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆవిష్కరించారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జాకీస్థానంలో రూ.330కోట్లతో రేమాండ్స్ కంపెనీ**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతమ్మ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. 220కోట్లతో వివిధ పథకాల కింద రోడ్లు, వంతెనలు, 1000 ఎకరాల్లో 300 మెగావాట్ల సామర్థ్యం గల రామగిరి సోలార్ ప్లాంట్, గొందిరెడ్డిపల్లి, దాదులూరులో 109కోట్ల పెట్టుబడితో 6వేల మందికి ఉపాధి కల్పించే ఎంఎస్‌ఎంఈ పార్క్, ననసకోట ఎంజేపీ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్, జీడిపల్లి రిజర్వాయర్ నుండి పరిటాల రవీంద్ర సాయనీ కాలువకు 810కోట్ల కేటాయింపు, జల జీవన్ మిషన్ ద్వారా 100కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తాగునీరు, జాకీస్థానంలో రూ.330కోట్లతో రేమాండ్స్ కంపెనీ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు.



**83917మంది పిల్లలకు 110కోట్ల తల్లికి వందనం**
మహిళా సంఘాలకు 516 కోట్లు రుణాలు, 41,315మందికి 136కోట్లతో పింఛన్లు, 83917మంది పిల్లలకు 110కోట్లతో తల్లికి వందనం, 1167మందికి ఆటోడ్రైవర్లకు 2.5కోట్లు, 727గోకులం షెడ్లు 9.80కోట్లు, రూ.10.50కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 7కోట్లతో ఆరోగ్య కేంద్రాలు, 41077కోట్లతో విద్యార్థులకు కిట్లు, 17కోట్లతో పాఠశాలల అభివృద్ధి, 36కోట్లతో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, పాఠశాల భవనాల అభివృద్ధికి 17కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వ హయాంలో రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణుల పై ఉందన్నారు. ఈ 40రోజులు ప్రతి ఇంటికీ మనం వెళ్లాలని చేసిన వాటి గురించి ప్రతి ఒక్కరికి వివరించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



**శాంత్రి భద్రతల పరిరక్షణకు తొలి ప్రధాన్యత ఇవ్వండి**
ధర్మవరం డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జగన్నాథరాజు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల ఎమ్మెల్యే సునీతమ్మతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ధర్మవరం సబ్ డివిజన్ లోని రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. గతంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న వాటి గురించి చర్చించారు. నియోజకవర్గంలో తమకు ప్రశాంత వాతావరణం ఉండటమే ముఖ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతమ్మ అన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. ఈ విషయంలో పార్టీలు కూడా చూడాల్సిన అవసరం లేదని.. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీతమ్మ స్పష్టం చేశారు.

# రైతుల కోసం బీమా ప్రీమియం కట్టలేరా

### జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అమలు - కూటమి అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి మంగళం

### రైతులకు అందని ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత డిమాండ్

**అనంతపురం సంక్షేమం, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి జిల్లాలో ఉన్న రైతులు కోసం బీమా ప్రీమియం కట్టలేరా అని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్‌కు సంబంధించి పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలని అధ్యక్షులు అనంత డిమాండ్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రైతులపై భారం పడకుండా ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేశామని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి మంగళం పాడారన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.




**వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు చేసి ప్రీమియం చెల్లింపు**

పరిశ్రమల పేరుతో కోట్లు విలువ చేసే భూములను అప్పనంగా ఇచ్చేస్తున్నారని, అలాంటిది అందరికీ అన్నం పెట్టే రైతాంగాన్ని ఆదుకునేందుకు కనీసం బీమా ప్రీమియంను చెల్లించలేరా? అని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా అంటేనే వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక రెండేళ్లుగా అతివృష్టి, అనావృష్టితో రైతాంగం నష్టపోయారని తెలిపారు. రైతులు ప్రీమియం చెల్లించినా గత ఖరీఫ్, రబీలో పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఈ ప్రభుత్వం అందించలేదని విమర్శించారు. అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సాధారణ సాగు విస్తీర్ణం 8 లక్షల 48 వేల ఎకరాలుంటే ఇప్పటి వరకు కేవలం 2 లక్షల 59 వేల 863 ఎకరాల్లో మాత్రమే పంట సాగుచేశారని తెలిపారు. ఇంకా 6 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయలేదని చెప్పారు. ఖరీఫ్ సీజన్ జూన్‌లో ప్రారంభం అయితే పంటల బీమా ప్రీమియం చెల్లించడానికి నోటిఫికేషన్‌ను జూలై 6వ తేదీన విడుదల చేసి.. ఆ తర్వాత రెండ్రోజులకు ప్రీమియం వివరాలు తెలియజేశారన్నారు. అయితే అప్పటికే రైతులు రుణాలు రెన్యూవల్‌తో పాటు కొత్త రుణాలు తీసుకున్నారని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. కొందరు రైతులు వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు చేసి ప్రీమియం చెల్లించిన పరిస్థితి ఉందన్నారు. ప్రతి పంటకూ బీమా ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోవాలంటూ సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని, జూలై 31కి గడువు ముగుస్తున్నా ఇంకా 1.90 లక్షల మంది రైతులు ప్రీమియం చెల్లించలేదన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఉచిత పంటల బీమా చేస్తే కొన్ని పంటలకు ఏకంగా రూ.18 లక్షల వరకు బీమా అందిందని గుర్తు చేశారు.

**తాము ప్రశ్నిస్తే కేసులు పెడతామంటూ బెదిరిస్తారా**

జిల్లాలో కీలకంగా ఉన్న వేరుశనగ సాగు ఈ ఖరీఫ్‌లో దారుణంగా పడిపోయిందని, 3.64 లక్షల ఎకరాల సాధారణ సాగు ఉంటే కేవలం 45 వేల ఎకరాల్లో వేరుశనగ సాగు అయినట్లు చెప్పారు. ఈ క్రమంలోనే పంట మార్పిడి చేసుకోవాలని చంద్రబాబు చెబుతున్నారని, కానీ ఇప్పటికే వేరుశనగ సాగు కోసం రైతులు ఎకరాకు రూ.640 చొప్పున ప్రీమియం చెల్లించినట్లు తెలిపారు. అలాంటి రైతులు వర్షాభావ పరిస్థితుల్లో పంట మార్పిడి చేసుకుంటే ప్రీమియం పరిస్థితి ఏంటని తెలిపారు. వేరుశనగకు ఎకరాకు ప్రీమియం రూ.640 చెల్లిస్తే కందికి ప్రీమియం రూ.80 మాత్రమేనని, మిగిలిన డబ్బులు రైతులకు తిరిగిస్తారా? లేదా? అనే విషయంపై ఎవరికీ స్పష్టత లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల కష్టాలను గుర్తించి సీఎం చంద్రబాబుతో మాట్లాడి బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఒక పంటకు ప్రీమియం కట్టి.. ఈ క్రాప్‌లో మరో పంట ఉంటే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 70 శాతం లోటు వర్షపాతం ఉందని, ఏడెనిమిది మండలాల్లో భూగర్భ జలాలు ఇంకిపోయాయని తెలిపారు. పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉలవలు, కందులు, జొన్నలు, అలసందలు, ఆముదం, కొర్రలు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని సలహాలు ఇవ్వడం కాకుండా ఆ పంట సాగుకు ఉచితంగా విత్తనాలను అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ దాదాపు రైతు కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లేనన్న విషయం గుర్తించుకుని రైతుల్లో మానసిక స్థైర్యాన్ని నింపాలని కోరారు. ప్రతిపక్షంగా తాము ప్రశ్నిస్తే కేసులు పెడతామంటూ బెదిరిస్తారని, క్షేత్రస్థాయికి ఎమ్మెల్యేలు వెళితే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని అన్నారు. ఇక రైతు కూలీలు వలసలు వెళ్లకముందే గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# రోగుల సేవలే ప్రాధాన్యం.. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

### : జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు -అన్ని విభాగాల హెచ్‌వోడీలతో సమీక్ష సమావేశం

### మందులు బయటకు రాయకూడదని, నెక్స్ట్‌జెన్ ఈ-హాస్పిటల్ డేటా నమోదు పక్కాగా చేయాలని ఆదేశం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 30)**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)లో అన్ని విభాగాల హెచ్‌వోడీలతో సమీక్ష సమావేశం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ధన్వంతరి హాలులో నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి, రోగుల సేవలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులను అనవసరంగా అల్ట్రాసౌండ్ స్కాన్‌లకు రిఫర్ చేయరాదని స్పష్టం చేశారు.





హెచ్‌వోడీలు తప్పనిసరిగా వార్డుల్లో హెడ్ నర్సులు, శానిటేషన్ సిబ్బందితో కలిసి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఇంటర్న్స్, పీజీ వైద్యుల బయోమెట్రిక్ (ఎఫ్ఆర్ఎస్) హాజరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులను ఆసుపత్రిలోనే అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు మందులు రాయకూడదని వైద్యులకు సూచించారు. నెక్స్ట్‌జెన్ ఈ-హాస్పిటల్ వెబ్‌సైట్‌లో రోగుల వివరాల నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయపాలనను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నెక్స్ట్‌జెన్ ఈ-హాస్పిటల్ డేటా ఎంట్రీ శాతం గణనీయంగా పెరగడం పట్ల సూపరింటెండెంట్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన సిబ్బందిని అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని కోరారు.

ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. లక్ష్మీ భాయ్, డా. నాగేశ్వరరావు, ఆర్ఎంఓ డా. వెంకటరమణతో పాటు వివిధ విభాగాల హెచ్‌వోడీలు, వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీ కంపెనీలకు భూములు, భవనాలు అద్దెకివ్వండి

**: యజమానులకు నగరపాలక సంస్థ పిలుపు**

**3 సెంట్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న స్థలాలు, భవనాల వివరాలు సమర్పించాలి**

**:కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 30)**

నగరంలో ఐటీ రంగ అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. నగర పరిధిలో 3 సెంట్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన భూములు, భవనాలను ఐటీ కంపెనీలకు లీజుకు లేదా విక్రయించేందుకు ఆసక్తి ఉన్న యజమానులు ముందుకు రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఒక ప్రకటనలో కోరారు.



ఖాళీ స్థలాలు, నిర్మాణంలో ఉన్న భవనాలు, పూర్తిగా నిర్మించిన భవనాలను ఐటీ కంపెనీల అవసరాలకు అనుగుణంగా లీజుకు లేదా విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న వారు కలెక్టరేట్ కార్యాలయంలోని డీఆర్వో ఛాంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఐటీ మేనేజర్ ఎస్. లీలావతి (సెల్: 7042930572)ను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు. ఆసక్తి గల యజమానులు స్థలం లేదా భవనం ఫోటోలు, యజమాని పేరు, సంప్రదింపు ఫోన్ నంబర్, ఈ-మెయిల్ వివరాలు, భూమి లేదా భవనం విస్తీర్ణం, లీజు లేదా విక్రయానికి సంబంధించిన వివరాలు, ఆశిస్తున్న ధర తదితర సమాచారాన్ని సమర్పించాలని సూచించారు.నగరంలో ఐటీ కంపెనీల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల లభ్యతను గుర్తించేందుకు, అలాగే ఐటీ రంగ విస్తరణకు అవసరమైన భూములు, భవనాల వివరాలను సేకరించే ప్రక్రియలో భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. అర్హత కలిగిన భూములు, భవనాల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను అందించాలని ఆయన కోరారు.

# రూ.1.52 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ

### ప్రారంభించిన గుమ్మనూరు నారాయణస్వామి,- డాక్టర్ పత్తి హిమబిందు

**అనంతపురం /గుంతకల్లు, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):** గుంతకల్లు పట్టణంలోని 7వ వార్డులో రూ.1.52 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. అంకాలమ్మ ఆలయం నుంచి సచివాలయం వరకు చేపట్టనున్న రహదారి, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందుతో కలిసి శంకుస్థాపన చేశారు.





**పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. 7వ వార్డులో రూ.1.52 కోట్లతో చేపట్టనున్న పనులు పూర్తయితే అంకాలమ్మ ఆలయం నుంచి సచివాలయం వరకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ శివన్న, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామప్ప, మునిస్వామి, మల్లయ్య, కుల్లాయప్ప, ఇంద్రమ్మ, మోహన్, లింగమూర్తి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా రెండు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం

### చిప్పగిరి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం





**చిప్పగిరి, జూలై, 30,( రిపబ్లిక్ న్యూస్)** అభివృద్ధి లక్ష్యంగా రెండు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిందని చిప్పగిరి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో తెలిపారు, మండల కన్వీనర్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్, ఆదేశాల మేరకు ఈరోజు కుందన గుర్తి ,దేగుల హాల్ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించామని, ఈ రెండు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా అమలు చేస్తున్నారని, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించామని గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో దేగుల్ హల్ మీసాల రామాంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రంగులు, పేర్లు మార్చినంత మాత్రాన చరిత్ర మారదు

### --మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్

**ఎమ్మిగనూరు, జులై, 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



పేర్లు, రంగులు మార్చినంత మాత్రాన గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి చెరిగిపోదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు పేర్లు మార్చి వాటిని ప్రస్తుత ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు.ఎమ్మిగనూరు పట్టణ సమీపంలోని బనవాసి గ్రామ పరిధిలో గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో “జగనన్న స్మార్ట్ సిటీ“ కోసం స్థలం కేటాయించి, లేఅవుట్ ఏర్పాటు చేసి, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించి ప్రాజెక్టును ప్రారంభించామని తెలిపారు. అప్పటి ఎమ్మెల్యే కే. చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ముందుకు సాగిందని, ప్లాట్ల విక్రయ ప్రక్రియ కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం అదే ప్రాజెక్టుకు “ఎన్టీఆర్ స్మార్ట్ సిటీ“గా పేరు మార్చి ప్రారంభించడం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి పనిచేసిందని నజీర్ అహ్మద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలకు పేర్లు మార్చి వాటిని తమ విజయాలుగా ప్రచారం చేసుకునే విధానాన్ని కూటమి ప్రభుత్వం అనుసరిస్తోందని ఆయన ఆరోపించారు.

# ఎన్టీఆర్ వైద్య సేవలు సకాలంలో అందాలి

### జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి






**అనంతపురం వైద్యం, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు, పీఎం రావత్ సేవలు సకాలంలో అర్హులందరికీ అందాలని ఏటువంటి అలసత్వాన్ని సహించబోమని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సమావేశ మందిరంలో అన్ని ప్రభుత్వ ప్రవేట్ ఆసుపత్రిలో పనిచేయుచున్న వైద్య మిత్రులు, టీం కోఆర్డినేటర్ లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాద సందర్భంలో గాయపడిన వారికి సకాలంలో పీఎం రావత్ పథకం ప్రకారం ఎలాంటి ఆలస్యం లేకుండా ఉచిత వైద్య సేవలు అందాలని, దానికై వైద్య మిత్రులు సకాలంలో నమోదు చేసి వైద్య చికిత్స సేవలు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవల కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సేవలు సకాలంలో అందే విధంగా ఆన్లైన్లో నమోదు, అనుమతి ముగించి చికిత్సలకు మార్గం సుగమం చేయాలని ఆయన చెప్పారు. రోగులకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ప్రలోభాలకు కాకుండా గురికాకుండా వారికి సౌకర్యవంతమైన ఆరోగ్య సేవలు అదేవిధంగా కృషి చేయాలన్నారు. కొందరు అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన పత్రాలతో సమర్పించి, వెంటనే సేవలందించేందుకు సహకరించాలన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో పొరపాట్లు జరిగితే , అలసత్వం గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. వైద్యమిత్రలు, కోఆర్డినేటర్స్ గత పని విధానాల్ని ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు.

# అంటరానితనం రూపుమాపాలి

### డీవీఎంసీ సభ్యుడు రామాంజనేయులు -సివిల్ రైట్స్ డేపై అవగాహన



**శ్రీ సత్య సాయి/బుక్కపట్నం, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**

సమాజంలో అంటరానితనం, వివక్ష, రెండు గ్లాసుల విధానం వంటి దురాచారాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు. గురువారం కొత్తచెరువు మండలం బండ్లపల్లి, బుక్కపట్నం మండలం వెంకటాపురం గ్రామాల్లో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించారు.

**ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి :** ఈ సందర్భంగా డీవీఎంసీ సభ్యుడు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో వివక్ష, అంటరానితనం, రెండు గ్లాసుల విధానం వంటి అనైతిక చర్యలకు తావు లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో అభివృద్ధి సాధించాలని, మద్యానికి దూరంగా ఉంటే కుటుంబాలు, సమాజం పురోగమిస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో చిన్నా, పెద్దా గొడవలకు దూరంగా ఉండి పరస్పర సఖ్యతతో జీవించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని అవసరమైన సందర్భాల్లో మాత్రమే వినియోగించాలని, అనవసరంగా దుర్వినియోగం చేయకూడదని అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, ఎస్సీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో మండల ఆర్ఐ కిరణ్, ఎమ్మార్వో, డిప్యూటీ ఎంపీడీవో, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, హెడ్ కానిస్టేబుల్, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీపీఐ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి

## తిమ్మారెడ్డి వ్యాఖ్యలపై కమ్యూనిస్టుల మండిపాటు.. జగదీష్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు

**అనంతపురం/గుత్తి, జూలై 30: (రిపబ్లిక్ న్యూస్)**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) దేశంలోకి చొచ్చుకొచ్చిన పార్టీ కాదని, స్వాతంత్ర్య ఉద్యమం, కార్మికులు, రైతుల హక్కుల కోసం పోరాడిన పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరభద్రస్వామి అన్నారు. బీజేపీ నాయకుడు తిమ్మారెడ్డి సీపీఐపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం గుత్తి ఆర్‌అండ్‌బీ బంగ్లాలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల కార్యదర్శి రామదాసుతో కలిసి ఆయన మాట్లాడారు.

సీపీఐ 1926లో నాగ్‌పూర్‌లో ఆవిర్భవించిందని, పార్టీ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని తిమ్మారెడ్డికి సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, కార్మికుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని, నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటాల్లోనూ కమ్యూనిస్టుల పాత్ర కీలకమన్నారు.

అనంతపురం జిల్లాకు స్వాతంత్ర్య పోరాటం, కమ్యూనిస్టు ఉద్యమాలతో సుదీర్ఘ అనుబంధం ఉందని వీరభద్రస్వామి అన్నారు. తరిమెల నాగిరెడ్డి, వీకే ఆదినారాయణరెడ్డి, చంద్రపుల్లారెడ్డి, నీలం రాజశేఖర్‌రెడ్డి, ఐదు కళ్ల సదాశివన్ వంటి అనేక మంది పోరాట యోధులు ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు.

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నాయకులెంత మంది ఉన్నారో తిమ్మారెడ్డి చెప్పాలని సవాల్ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అయితే ఈ సందర్భంగా ఆయన చేసిన పలు ఆరోపణలకు



ఆధారాలు చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ జగదీష్‌ను రోడ్లపై తిరగనివ్వబోమంటూ హెచ్చరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వీరభద్రస్వామి అన్నారు. 45 ఏళ్లకు పైగా సీపీఐలో పనిచేస్తూ రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళల సమస్యలపై అనేక ఉద్యమాలకు జగదీష్ నాయకత్వం వహించారని తెలిపారు. గుంతకల్లు ప్రాంతంలో వేలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించడంలో, ఆర్టీసీ బస్టాండ్, 100 పడకల ఆస్పత్రి వంటి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించడంలో జగదీష్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా గుంతకల్లు నియోజకవర్గానికి నీరు అందించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు నిర్వహించామని వీరభద్రస్వామి తెలిపారు. ఆ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం స్పందించి గుంతకల్లు నియోజకవర్గానికి నీటి కేటాయింపుపై జీవో విడుదల చేసిందన్నారు. ఈ విషయాలపై అనుమానం ఉంటే సంబంధిత నీటిపారుదల శాఖ కార్యాలయంలో రికార్డులు పరిశీలించాలని తిమ్మారెడ్డికి సూచించారు.

గుత్తి ప్రాంతంలోనూ పేదలకు ఇళ్ల స్థలాలు, గుత్తి చెరువుకు నీరు, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారంలోనూ పార్టీ పాత్ర ఉందని తెలిపారు. పామిడిలో పేదలకు ఇళ్ల స్థలాలు సాధించడంతో పాటు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు సీపీఐ కృషి చేసిందన్నారు. జగదీష్ చేసిన పోరాటాల చరిత్రను ఒక్క పేజీలో రాయడం కూడా సాధ్యం కాదని వీరభద్రస్వామి అన్నారు. ఆయనను విమర్శించే నైతిక విలువ తిమ్మారెడ్డికి లేదని వ్యాఖ్యానించారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. దేశ ఆర్థిక పరిస్థితి, కేంద్ర ప్రభుత్వ అప్పులు, ప్రజా సమస్యలపై బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కులాలు, వర్గాల మధ్య విభేదాలు పెంచే రాజకీయాలకు స్వస్తి పలకాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీపీఐ, కమ్యూనిస్టు నాయకులపై అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు పునరావృతమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వీరభద్రస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ నాయకుడు రమేష్‌బాబు, మండల కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, మండల సహాయ కార్యదర్శులు వెంకటరాముడు, నరసింహయ్య, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, ఏఐటీయూసీ అమాలి వర్కర్స్ నాయకుడు మల్లికార్జున, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకుడు రజాక్‌వలి, సీనియర్ నాయకులు షఫీ, రామకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేపే చివరి అవకాశం... పంట బీమా మిస్ అయితే నష్టమే!

**ఖరీఫ్2026 పంటల బీమా నమోదు జూలై 31తో ముగింపు**

**నాన్-లోనీ రైతులకు మండల వ్యవసాయ అధికారి అత్యవసర విజ్ఞప్తి**

**దేవనకొండ, జూలై 30( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**



ఖరీఫ్2026 పంటల బీమా పథకం కింద నాన్-లోనీ రైతులు పంటల బీమా నమోదు చేసుకోవడానికి జూలై 31, 2026 చివరి తేదీ మాత్రమే మిగిలి ఉందని దేవనకొండ మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అర్హులైన రైతులందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటిలోపు పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రీమియం చెల్లించే సమయంలో దరఖాస్తులో పంట వివరాలు, సాగు విస్తీర్ణం, బ్యాంకు ఖాతా వివరాలు, పాలసీ వివరాలు తప్పుగా నమోదైనట్లయితే, వాటిని సరిదిద్దుకునేందుకు కామన్ సర్వీస్ సెంటర్ల లో ప్రత్యేక సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. రైతులు తాము ప్రీమియం చెల్లించిన అదే జూజ కేంద్రానికి వెళ్లి వెంటనే సవరణల కోసం దరఖాస్తు నమోదు చేయించుకోవాలని సూచించారు.అదేవిధంగా రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఈ అవకాశంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రతి అర్హ నాన్-లోనీ రైతుకు సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అనూహ్య నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భరోసా కల్పించే పంటల బీమా పథకాన్ని ప్రతి అర్హ రైతు సద్వినియోగం చేసుకోవాలని, చివరి తేదీ వరకు వేచి చూడకుండా రేపటిలోపు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు.

# పాణ్యం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శకునాల గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమం

### ఈ హరికృష్ణ గౌడ్ మురళి రెడ్డి ఆధ్వర్యంలో

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 30(రిపబ్లిక్ న్యూస్)**



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకుకర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలు డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీల అమలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలితాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. ప్రచార పత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈ హరి గౌడ్, మురళి రెడ్డి, బోయ పుల్లయ్య, చాకలి మద్దిలే, బోయ మనోహర్, మంగలి తిరుమలేష్, మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా నారా భువనేశ్వరి కలిసిన జమీర్ అక్బర్ బాషా.



**రైల్వే కోడూరు జూలై 30 రిపబ్లిక్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని గురువారం కుప్పం లో తమ నివాసంలో ఓబులవారిపల్లి మండలం సీనియర్ మైనార్టీ నాయకులు జమీర్ అక్బర్ బాషా ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం ఆయన మండలంలోని పలు సమస్యలపై సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నియోజకవర్గం లో ఉన్న ప్రజా సమస్యలు,అలాగే మైనార్టీల అభివృద్ధి,పెన్షన్లు తదితర విషయాలపై ఆమెకు వివరించి ఆ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆమెను కోరారు, పద్యములు నారా భువనేశ్వరి స్పందించి సానుకూలంగా అన్ని సమస్యలు పరిష్కార మార్గాలు చూపుతామని హామీ ఇవ్వడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశాడు, సమస్యల పట్ల ఆమె స్పందించిన తీరు ఎంతో ఆనందంగా ఉందని మైనార్టీ నాయకులు అక్బర్ బాషా అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు అర్బన్ 28వ వార్డు లక్ష్మీపురం గ్రామం , బొల్లవరం గ్రామంలో పర్యటించిన పాణ్యంఎమ్మెల్యే



**కల్లూరు ప్రతినిధి, జులై 30(రిపబ్లిక్ న్యూస్)**



కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ లక్ష్మీపురం గ్రామం మరియు కల్లూరు మండలం బొల్లవరం గ్రామాల్లో పర్యటించి ముందుగా బొల్లవరం గ్రామం లో 11 లక్షల విలువ గల సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు, అనంతరం గ్రామాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రతి పల్లెకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాం అని కరపత్రాలు అందజేసి ప్రజలకు వివరించిన పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఈకార్యక్రమంలో ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు కల్లూరు మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపోగువెంకటస్వామి,క్లస్టర్,ఇంచార్జిమహానంది,లక్ష్మీపురం గ్రామం నాయకులు మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి,రాధాకృష్ణ రెడ్డి, రామిరెడ్డి, శివ, మారెన్న, పందిపాడు గ్రామ నాయకులు శేఖర్ చౌదరి, దేవేందర్ రెడ్డి, బొల్లవరం గ్రామ నాయకులు మస్తాన్ నాయుడు,విజయ్,పీవీ రమణ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ నాయుడు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాబు ది అభివృద్ధి విజన్ - జగన్ ది అబద్ధాల విజన్

**రెండేళ్లలో అభివృద్ధి , సంక్షేమం అమలు**

**వైసీపీలో విధ్వంసం,అరాచకం,అబద్ధ ప్రచారాలే**

**ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి**





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలో ప్రజలకు నమ్మకం, అభివృద్ధి, సంక్షేమాన్ని అందించగా, గత వైసీపీ పాలనలో విధ్వంసం, అరాచకం, అబద్ధ ప్రచారాలే కనిపించాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బొంతలపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి హారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను విని, సంబంధిత అధికారులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**డీఎస్సీ పై వైయస్సార్సీపి నేతలు తప్పుడు ప్రచారం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. రెండేళ్లలో రాష్ట్రానికి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో దేశంలోనే అత్యధికంగా మిగతా రాష్ట్రాల్లో కంటే 25.3 శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని తెలిపారు.2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని, దీనిపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

**లక్ష కోట్ల పెట్టుబడులతో ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటు**

వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతుల భూముల భద్రతకు ముప్పుగా మారిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో సంతకంతో ఆ చట్టాన్ని రద్దు చేసి, రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విస్తృతంగా పెరిగాయని, ప్రస్తుతం ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా వాటిపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. రాయలసీమ రైతాంగ అభివృద్ధి కోసం రూ.30 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో పాటు, రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, వ్యవసాయ యంత్రాలు అందిస్తున్నట్లు వివరించారు.పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ.2,202.07 కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, లక్ష కోట్ల పెట్టుబడులతో పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే నా లక్ష్యం**

అలాగే ఆమడగూరులో రూ.51,300 కోట్లతో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటవుతోందని పేర్కొన్నారు. నియోజవర్గం లో అత్యంత ప్రాధాన్యత గా భావించి 193 చెరువులు, 2 రిజర్వాయర్లు నిర్మాణాన్ని చేపట్టి వచ్చే మూడేళ్లలో అన్ని చెరువులకు కృష్ణా జలాలను అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే నా లక్ష్యం సంకల్పం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,సచివాలయ సిబ్బంది,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక విద్యార్థులకె సీట్లలో మొదటిప్రాధాన్యత, ఏపీఎండిసి స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్ అమలు చేయాలి:తల్లెం భరత్ కుమార్ రెడ్డి.







**రైల్వే కోడూరు జూలై 30 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామం ఏపీఎండిసి ఆధ్వర్యంలోని ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం స్థానిక పేద పిల్లలకు ప్రాధాన్యతనిచ్చి వారి భవిష్యత్తుకు పూలబాట వేయవలసిన ఏపిఎం డిసి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం స్థానిక పేద, కార్మికుల పిల్లలకు కాకుండా ఇతరులకు సీట్లు కేటాయించడంపై తల్లెం ఏపీఎండిసి సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు,

మంగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఏపీఎండీసీ కార్పొరేట్ సమస్త సామాజిక బాధ్యత ( సి ఎస్ ఆర్ ) కింద ఏర్పాటు చేసిన ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్‌లో ఎదురవుతున్న సమస్యలపై బుధవారం సీపీఓ గోపీనాథ్‌కు రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు డి ఆర్ యు సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులతోకలిసి సిపిఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2018లో ఏర్పాటు చేసిన ఈ పబ్లిక్ స్కూల్ డేంజర్ జోన్ పరిధిలోని గ్రామాల పిల్లలకు, కార్మికుల, డ్రైవర్లు, క్లీనర్లు, ఏపీఎండీసీ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యతగ ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్లో సీట్లు ఇస్తామని యాజమాన్యం గతంలో హామీ ఇచ్చిందని, దానిని తుంగలో తొక్కి స్థానికేతరులకు సీట్లు కేటాయించడం సరికాదని గుర్తుచేశారు. కానీ, నేడు స్థానిక పిల్లలకు సీట్లు ఇవ్వకుండా, దరఖాస్తు ఫారమ్ పేరిట ఒక్కొక్కరి నుండి 300 రూపాయలు వసూలు చేసి నింపిన దరఖాస్తు ఫారం స్వీకరించి అనంతరం సీటు ఇవ్వకుండా తిరస్కరించడం అత్యంత బాధ,విచారకరమని తల్లెం ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 150 మందికి పైగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి, సీట్లు లేవని చెప్పడం తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.

విద్య నేర్పడంలో నాణ్యత లోపించిందని, అదనపు ఫీజుల భారం విద్యార్థుల తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సులోరియాలో ఏపీఎండీసీ నడుపుతున్న స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తు స్థానికులకు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నారని, కానీ ఏపీ లోని మంగంపేట స్కూల్‌లో మాత్రం సాధారణ సిలబస్ పెట్టి నాణ్యత లేని విద్యను అందిస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్కూల్‌లో కనీసం విద్యార్థులకు సరిపడా లైబ్రరీ సౌకర్యం కూడా లేకపోవడం శోచనీయమన్నారు. 2,500 రూపాయలు ఉండే పుస్తకాల ధరలను, 6,000 నుండి 15,000 వరకు పెంచడమే కాకుండా, స్కూల్ ఫీజులను సైతం 6,000 నుండి 9,000 వరకు అదనంగా పెంచి తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల చొరవతో మధ్యాహ్న భోజన పథకం, కంప్యూటర్ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చినప్పటికీ, నేడు ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లోకి వెళ్లడంతో విద్యా ప్రమాణాలు క్షీణించాయని ఆరోపించారు. మంగంపేట నుంచి వందల కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్న ఏపీఎండీసీ, స్థానిక పిల్లల చదువుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఈ సమస్యలపై తక్షణమే విచారణ జరిపి, మంగంపేట ఏపీఎండీసీ స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేయాలని, స్థానిక పిల్లలందరికీ ప్రాధాన్యత పై సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఓరుగంటి అనిల్, వెంకటేష్, అనిల్ స్వామి, సురేష్, రమణ, సుబ్బయ్య, వెంకటరమణ, పరశు రాము, బాబు, హరి, వెంకట సుబ్బమ్మ, లచ్చుమ్మ, మునిలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి -నంద్యాల ట్రాఫిక్ పోలీసులు

**నంద్యాల క్రైం, జూలై 30, (రిపబ్లిక్ న్యూస్):**
రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతను కాపాడడం లక్ష్యంగా నంద్యాల జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలను జిల్లావ్యాప్తంగా నిరంతరం నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, మద్యం సేవించి ఆటో నడిపిన వ్యక్తికి నంద్యాల న్యాయస్థానం మూడు రోజుల సాధారణ కారాగార శిక్ష విధించింది. నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన స్థానిక పట్టణ కేంద్రంలో రాణి మహారాణి సెంటర్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిక్కిలి.వెంకటరమణ (45) అనే వ్యక్తి మద్యం సేవించిన స్థితిలో ఆటోను నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు బ్రీత్ అనలైజర్‌తో పరీక్ష నిర్వహించగా 396 ఎంజి/100 ఎంఎల్ ఆల్కహాల్ ఉన్నట్లు తేలింది. ఇది చట్టం అనుమతించిన పరిమితిని మించి ఉండటంతో సంబంధిత




సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నంద్యాల స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి శ్రీనివాస రెడ్డి నిందితుడికి మూడు రోజుల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్‌తో పాటు ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాల్లో అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, న్యాయస్థానం ద్వారా జరిమానాలు, జైలు శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగుతాయని తెలిపారు.

**నంద్యాల జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి:** మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపవద్దు. మద్యం సేవించిన వ్యక్తికి వాహనం అప్పగించవద్దు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించండి. మీ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై అవగాహన కల్పించండి. మీ ఒక్క బాధ్యతాయుతమైన నిర్ణయం అనేక ప్రాణాలను కాపాడగలదు.

# రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం

**అనంతపురం/గుత్తి, జూలై 30:( రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం' డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా గుత్తి మండలం ఇసురాళ్లపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తి, పామిడి నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈశ్వర్ ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు.

రైతులకు ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. పింఛన్‌ను రూ.4 వేలకు పెంచి వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులకు అండగా నిలిచామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని



తెలిపారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తారని ఈశ్వర్ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రెండేళ్లలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, మిగిలిన మూడేళ్లలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని గ్రామస్థులకు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బద్రి వలి, పట్టణ



అధ్యక్షుడు ఎంకే చౌదరి, మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య,గుత్తి తెలుగు యువత అధ్యక్షుడు కిట్టు యాదవ్, డీలర్ హరిప్రసాద్, మాజీ సర్పంచ్ జానకి రాముడు, కృష్ణమూర్తి, ఆదినారాయణ, మాజీ సర్పంచ్ రామలింగమయ్య, నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు, ఇసురాళ్లపల్లి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైనింగ్‌తో లక్ష ఎకరాల భూగర్భ జలాలకు గండి

40 టీఎంసీల ప్రాజెక్టును జగన్ 83 టీఎంసీలకు పెంపు
పిల్ల కాలువలు నిర్మించే వరకు ఉద్యమం ఆగదు
జైళ్లు కొత్త కాదు .. రైతుల కోసం ఎందాకైనా సిద్ధం
రైతులకు ఎండిపోయిన బోర్లే మిగిలాయి
పాదయాత్రలో కదం తొక్కిన రైతులు
మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):**
లైనింగ్‌తో లక్ష ఎకరాల భూగర్భ జలాలకు గండి పడుతోందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగు, తాగునీటి హక్కుల కోసం రైతాంగం కదం తొక్కింది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ఆధ్వర్యంలో గురువారం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల నుంచి హంద్రీ నీవా కాలువ వరకు నిర్వహించిన పాదయాత్రకు జిల్లా నలుమూలల నుంచి రైతులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. మాజీ మంత్రి శైలజానాథ్, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, జెడ్పీ మాజీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కదిరి ఇన్చార్జ్ మక్బూల్, హిందూపురం ఇన్చార్జ్ దీపిక, మడకశిర ఇన్చార్జ్ ఈరలక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేలకు, కాంట్రాక్టర్లకు లాభాలు చేకూరాయి**
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ హంద్రీ నీవా ప్రాజెక్టును దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదు టీఎంసీల తాగునీటి పథకం నుంచి 40 టీఎంసీల సాగునీటి ప్రాజెక్టుగా తీర్చిదిద్దారని, అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దానిని 83 టీఎంసీల సామర్థ్యానికి విస్తరించేలా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ దానిని 40 టీఎంసీలకే పరిమితం చేసేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో నిధులు మాత్రం పారుతున్నాయని, రైతుల పొలాలకు నీళ్లు మాత్రం చేరడం లేదని ప్రకాష్రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హంద్రీ నీవా కాలువకు కాంక్రీట్ లైనింగ్ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని,



కానీ రైతులకు ప్రయోజనం శూన్యమని విమర్శించారు. హంద్రీ నీవా కాలువకు రూ.3,800 కోట్లతో లైనింగ్ వేయడం వల్ల దాదాపు లక్ష ఎకరాల్లో భూగర్భ జలాలు తగ్గిపోయాయని, వేలాది బోర్లు ఎండిపోయాయని అన్నారు. డిస్ట్రిబ్యూటరీలు నిర్మించకుండా ప్రధాన కాలువకు లైనింగ్ వేయడం దేశంలో ఎక్కడా ఉండదని ఎద్దేవా చేశారు. రైతులకు ఎండిన బోర్లు దాదాపు రూ.4 వేల కోట్లతో లైనింగ్ వేసి కుప్పంకు నీళ్లు తీసుకెళ్లారని, టీడీపీ ఎమ్మెల్యేలకు, కాంట్రాక్టర్లకు లాభాలు చేకూరాయని, రైతులకు మాత్రం ఎండిపోయిన బోర్లు మాత్రమే మిగిలాయని మండిపడ్డారు. రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలంటే పిల్లకాలువలు నిర్మించాల్సిందేనని స్పష్టం చేశారు.

**సీమకు రావాల్సిన హంద్రీ - నీవా విస్తరణను అడ్డుకున్నారు**
అనంతపురం తర్వాతే కుప్పంకు నీరు అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన తర్వాతే



కుప్పంకు నీళ్లు తరలించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. 2014 – 19 మధ్య హంద్రీ నీవా మిగులు పనుల అంచనాలను అనవసరంగా పెంచి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. బీటీపీ, అప్పర్ పెన్నార్, 36వ ప్యాకేజీ పనుల్లో అసలు విలువ కంటే అనేక రెట్లు అంచనాలు పెంచి ఖర్చు చేశారని విమర్శించారు. మడకశిర బ్రాంచ్ కాలువ పనులకు రూ.770 కోట్లతో టెండర్లు పిలవడంపై ప్రశ్నించిన ఆయన, దాదాపు రూ.350 కోట్ల లాభం కోసం ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. తురకాలపట్నం మీదుగా పేరూరు డ్యాంకుకు నీళ్లు అందించే అవకాశాన్ని కూడా దెబ్బతీశారని అన్నారు. రాయలసీమకు నీళ్లు కావాలి తెలంగాణలో పాలమూరు – రంగారెడ్డి, దిండి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు వేగంగా పూర్తవుతున్నాయని, కానీ రాయలసీమకు రావాల్సిన హంద్రీ – నీవా విస్తరణను అడ్డుకున్నారని ప్రకాష్రెడ్డి విమర్శించారు. శ్రీశైలం నుంచి హంద్రీ నీవాకు వచ్చే నీటి అవకాశాలను కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రైతుల హక్కుల కోసం మాట్లాడుతున్న నాయకుల గొంతు నొక్కుతున్నారని ఆరోపించిన ప్రకాష్రెడ్డి, జైళ్లు తమకు కొత్త కాదని, హంద్రీ నీవా కింద పిల్లకాలువలు నిర్మించే వరకు ఉద్యమం ఆగదని ప్రకటించారు. రైతుల కోసం ఎందాకైనా పోరాటాలు సాగిస్తామన్నారు. రైతులంతా ఐక్యంగా పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.





# ఎస్ఎఫ్ఐ నాయకురాలు ఐసీ గోష్ కు మద్దతుగా నిరసన.

**రైల్వే కోడూరు జూలై 30 రిపబ్లిక్ న్యూస్.**



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన పేపర్ లీకేజ్ వ్యతిరేక విద్యార్థి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకురాలు ఐసీ ఘోష్‌ను అక్రమంగా అరెస్టు చేయడానికి పోలీసులు చేసిన డ్రామాకు నిరసిస్తూ తిరుపతి జిల్లా చిట్వేల్‌లో సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, ఢిల్లీలోని సీపీఎం పార్టీ జాతీయ కార్యాలయంలో ఉన్న ఐసీ ఘోష్‌ను కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు ధోరణిలో లక్ష్యంగా చేసుకుని, బ్యాడ్జీలు లేకుండా ప్రైవేటు వాహనంలో వచ్చిన పోలీసులు కార్యాలయంలోకి ప్రవేశించి అరెస్టు చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. అయితే సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ పోలీసులను నిలదీసి అడ్డుకోవడంతో వారు వెనుదిరిగారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆందోళనకారులపై కక్షసాధింపు చర్యలు ఉండకూడదని స్పష్టం చేసినప్పటికీ, పాత కేసులను తెరపైకి తీసుకొచ్చి ఐసీ ఘోష్‌ను అండమాన్ జైలుకు పంపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ నాయకులు ఖండించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీహెచ్ చంద్రశేఖర్, సీఐటీయూ కోడూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్. వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పందికాళ్ల మణి, శంకరయ్య, కేవీపీఎస్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఓబిలి పెంచలయ్య, సీఐటీయూ నాయకులు ఎన్. ఆనంద్, ఆర్. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంపౌండ్ గోడను ఏర్పాటు చేయించండి సారూ





**కర్నూలు ప్రతినిధి, జులై 30(రిపబ్లిక్ న్యూస్)**
పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో సోలార్ ప్రాజెక్ట్ భూమ పూజ చేయడానికి వచ్చినటువంటి విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకుఎస్ డబ్ల్యూ ఎంపీపీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని హోసూర్ గ్రామ జై భీమ్ యువసేన సభ్యులు స్కూల్ పిల్లలతో కలిసి వినతి పత్రం అందించడం జరిగినది,ఎస్ డబ్ల్యూ ఎంపీపీ స్కూల్ నందు పిల్లలకు రక్షణ కవచంగా ప్రహరీ గోడ లేనందున టీచర్లు మరియు తల్లిదండ్రులు ఆందోళనకు గురి అవుతున్నారు ఎందుకంటే స్కూల్ కి దగ్గర్లోనే ప్రధానరహదారి ఉన్నందువలన ప్రతి నిమిషం రద్దీగా వాహనాలు తిరుగుతూ ఉండటంవల్ల పిల్లలకు ఏ సమయమున ఎలాంటి ఆపద జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు అలగే హోసూర్ గ్రామంలో దాదాపు అన్ని కులాలు కలిసి పదివేలమందికి పైగా మరియు ఓట్ బ్యాంకింగ్ ఎనిమిది వేల దాకా ఉన్న గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహంకు స్థలం ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ బాబును కోరడం జరిగినది

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు చారాల ఉన్నత పాఠశాల విద్యార్థినుల ఎంపిక

**చౌడేపల్లి ప్రతినిధి జూలై 30 రిపబ్లిక్ న్యూస్**
జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు చారాల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్ర తెలిపారు సదుం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల వేదికగా ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ పుంగనూరు నియోజకవర్గ స్థాయి కబాడీ సెలక్షన్స్ లో చారాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు .ఈ ఎంపిక




పోటీలలో పాఠశాలకు చెందిన హేమశ్రీ (9వ తరగతి), నేత్ర (10వ తరగతి) అనే ఇద్దరు విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు బాలికలు ఎంపికైన పట్ల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేణుక హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో ఇదే రకమైన ప్రతిభను కనబరిచి, జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ప్రతిభతో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను ఈ సందర్భంగా అభినందించారు. వారితోపాటు ఉపాధ్యాయులు సహదేవయ్య, సుబ్రహ్మణ్యం, నాగరాజు, రమణ బాబు, నారాయణ, మార్ కొండయ్య, శరత్ చంద్ర, రూబీ రాణి, ప్రతిమ, వరలక్ష్మి, శ్రీదేవి, అయిషా, వీణా, వెంకటరత్నమ్మ తదితరులు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు

# చౌడేపల్లిలో డివిజనల్ అభివృద్ధి అధికారి పర్యటన ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రాల పరిశీలన వర్మీ కంపోస్ట్‌ను రైతులకు అందించాలని ఆదేశం

**చౌడేపల్లి ప్రతినిధి జూలై 30 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలంలో మదనపల్లె డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయన మండల పరిధిలోని పుదిపట్ల స్వచ్ఛ భారత్ సంకల్పం కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న వర్మీ కంపోస్టు తయారీ విధానం, చెత్త సేకరణ తీరును నిశితంగా పరిశీలించి



పలు సూచనలు చేశారు.అనంతరం చౌడేపల్లిలోని చెత్త సేకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న చెత్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించిన ఆయన, తయారైన వర్మీ కంపోస్ట్ ఎరువును స్థానిక రైతులకు అందుబాటులోకి తెచ్చి అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛరథం షెడ్యూల్‌లో భాగంగా అమినిగుంట పంచాయతీలో పర్యటించి పొడి చెత్త సేకరణ విధానాన్ని, గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు స్వచ్ఛరథం ఆపరేటర్‌తో నేరుగా మాట్లాడారు. స్వచ్ఛరథం సేవలను మరింత సమర్థవంతంగా మరియు మెరుగ్గా ప్రజలకు అందించడానికి చేపట్టాల్సిన పలు ముందస్తు చర్యలను, సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లీలా మాధురి, డిప్యూటీ ఎంపీడీవోలు మస్తాన్, గఫూర్, పంచాయతీ అభివృద్ధి అధికారులు రెడ్డి ప్రకాష్ రెడ్డి, శివ, మహేశ్వర్, అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.**

**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలపై సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు జిల్లాల్లో అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాలు వరదలపై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా వారి వారి కేంద్ర కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు 24 గంటలు పని చేయాలని అన్నారు. జిల్లాల వారిగా కురిసిన వర్షాలు, డ్యాం లలో చేరిన నీరు, దెబ్బతిన్న, రోడ్లు వంతెనలు, చేపట్టిన సహాయ చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే తక్షణమే స్పందించాలని






వివరించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు టామ్ టామ్ చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, వైద్యారోగ్య శాఖా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసర ప్రాంతాలలోనికి పశుకాపరులు, మత్స్యకారులు, ఇతరులు ఎవరు వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, .భారీ వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని వివరించారు. పోలీసు శాఖ తరపున అవసరమైన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ ప్రతిమా సింగ్, మాట్లాడుతూ.. ఆస్తి, నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాలని , గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో వర్షం నీరు నిలవకుండా చూడాలని , విద్యుత్ స్తంభాలు తాకవద్దని , పశువులను సురక్ష ప్రాంతాల్లో ఉంచాలని, పురాతన భవనాలలో నివసిస్తున్న వారెవరైనా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ ఓ అంబ దాస్ రాజేశ్వర్,జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 84 కేసుల సీరియల్ దొంగల ముఠా అరెస్ట్

## సంగారెడ్డి జిల్లా రూరల్ పోలీసులకు చిక్కిన ఇద్దరు అంతర్రాష్ట్ర చోరీగాళ్లు

**సంగారెడ్డి పతినిధి జులై 30 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

జైలు నుండి బయటకు వచ్చిన వెంటనే మళ్లీ చోరీలకు పాల్పడిన ఇద్దరు దొంగలను సంగారెడ్డి జిల్లా రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు29-07-2026 మంగళవారం సాయంత్రం సంగారెడ్డి చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారువారిని ఆపి విచారించగా అనుమానాస్పదంగా మాటలు మార్చారుఅనుమానంతో క్షుణ్ణంగా విచారించగా సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో వరుస చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారు మునితాని అమర్ రాజ్ కుమార్ రెడ్డి వయసు 28 వృత్తి బైక్ మెకానిక్, నివాసం హైదరాబాద్ ఇతనిపై ఇప్పటికే 84 కేసులు ఉన్నాయిఅచ్చిగారి సాయికిరణ్ ఈశ్వర్ వయసు 22, వృత్తి కూలీ నివాసం రాదీ నగర్, హైదరాబాద్విచారణలో ఇద్దరూ జైలు నుండి విడుదలైన తర్వాత డబ్బు అవసరాల కోసం,





విలాసాల కోసం మళ్లీ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారుసంగారెడ్డి, హైదరాబాద్ తో పాటు ఏపీలోని కర్నూల్ వరకు వెళ్లి చోరీలు చేసినట్లు వాంగ్మూలం ఇచ్చారు

మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చోరీ పాఠశాల తాళాలు పగులగొట్టి కంప్యూటర్లు, బ్యాటరీలు, మానిటర్లు ఎత్తుకెళ్లారు తేగంపేట గ్రామంలో ఒక ఇంట్లోకి చొరబడి 3.5 తులాల బంగారం, 8 తులాల వెండి ఆభరణాలను దోచుకున్నారునిందితుల వద్ద నుండి 3 ద్విచక్ర వాహనాలు మరియు కొన్ని సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారుఅలాగే కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు సంగారెడ్డి డీ.ఎ.స్పీ సత్తయ్య గౌడ్ తెలిపారుఈ మీడియా సమావేశం లో డీ.ఎ.స్పీ సత్తయ్య గౌడ్ తో సంగారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నయుముద్దీన్,సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## వనికినిదేన్నె గ్రామంలో ఎమ్ ఎల్ ఏ భూమా అఖిల ప్రియ

# డోర్ టు డోర్ 3వ రోజు కార్యక్రమం.

**ఆళ్లగడ్డ జులై 30 రిపబ్లిక్ న్యూస్**

ఈ సందర్భంగా ప్రజల తో ఎమ్ ఎల్ ఏ మాట్లాడుతూ వనికినిదేన్నె గ్రామంలో సుమారు రూ.25 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని గర్వంగా మీ అందరికీ తెలియజేస్తున్నాం. మేము ఏ గ్రామానికి వెళ్లినా ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి చెబుతున్నాం. ఎందుకంటే గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి గ్రామాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని, వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతోంది.

నిధులు తీసుకురావడం అంటే అంత సులభమైన పని కాదు. అధికారులతో, మంత్రులతో, అవసరమైతే ముఖ్యమంత్రి తో చర్చించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి నిధులు సాధించి ఆళ్లగడ్డ వంటి ప్రాంతానికి అభివృద్ధి చేయడం కోసం ఎంతో కష్టపడుతున్నాం డబ్బులు వచ్చాయంటే పనులు జరిగిపోతాయని అనుకోవద్దు. నిధులు సమకూర్చడం నుంచి పనులు పూర్తయ్యే వరకు ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోంది.





కాంట్రాక్టర్లకు బిల్లులు ఆలస్యమైనా, వారితో నిరంతరం మాట్లాడి, పనులు ఆగకుండా ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలు, పార్టీ కార్యకర్తలు, కాంట్రాక్టర్లు అందరి సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమవుతోంది.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజల గడప వద్దకు తీసుకెళు _న్నాం. వైసీపీ నాయకులు చేసే ప్రతి అసత్య ప్రచారానికి వాస్తవాలతో సమాధానం ఇస్తున్నాం. ఎక్కడైనా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు లేదా నాయకులకు ఇబ్బందులు ఎదురైతే వాటిని వెంటనే పార్టీ, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యతను నిర్వర్తిస్తున్నాం. ఈరోజు మేము గ్రామాల్లో ధైర్యంగా తిరిగి ప్రజలను ఓటు అడగగలుగుతున్నామంటే, దానికి కారణం మేము చేసిన అభివృద్ధి, ప్రజల కోసం చేసిన సేవ. అదే మా బలం. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో, దీనికంటే మరింత కష్టపడి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం. ప్రజల ఆశయాలే మా లక్ష్యం, గ్రామాభివృద్ధే మా ధ్యేయం అంటూ గ్రామమశీతాకలియ తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలతో మమేకమవుతూ వర్షం పడుతున్న లెక్కచేయకుండా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని కొనసాగించారు.

## జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభా పురస్కారం అందుకున్న రాయికల్ జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యాయుడు చెరుకు మహేశ్వర శర్మ

**రాయికల్ మండలం జులై,30( రిపబ్లిక్ న్యూస్)**



న్యూఢిల్లీ లోని ఆంధ్ర అసోసియేషన్ భవనం లో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ సి నారాయణ రెడ్డి జయంతి వేడుకల కార్యక్రమంలో జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభా పురస్కారాన్ని కేంద్ర ఉక్కు గనుల మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చేతులమీదుగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు బీద మస్తాన్ రావు,బంగారు లక్ష్మణ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రవచనకర్త ఆకెళ్ళ విభీషణ శర్మ జాతీయ సాహిత్య పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాభ్ ఉద్దంరాజు చైతన్య రాజు తుమ్మల పల్లి రామసత్యనారాయణ,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు అవార్డు అందుకున్న చెరుకు మహేశ్వర శర్మ ను రచయితలు కామని లక్ష్మయ్య,వాసరవేణి పర్శరాములు ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు అభినందించారు

## రాయికల్ మున్సిపల్ పలంబర్ గుమ్ముల భీమయ్య మరణం పట్ల సంతాపం తెలిపిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ చైర్మన్ కట్కాం రవీందర్ పాలకవర్గం, సిబ్బంది, దాహన సంస్కారాల కొరకై 10వేల రూపాయలు అందజేసిన చైర్మన్ కట్కాం రవీందర్





**రాయికల్ మండలం జులై30( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపల్ కార్మికుడు ప్లంబర్ భీమయ్య అనారోగ్యము తో మృతిచెశీదగా పార్తీవ దేహానికి నివాళులు అర్పించి మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ఈ సందర్భంగా చైర్మన్ కట్కాం రవీందర్ మాట్లాడుతూ పట్టణంలో మునిసిపల్ లో పనిచేసినగుమ్ముల భీమయ్య చనిపోవడం దురదృష్టకరమని అయన వ్యాఖ్యానించారు ఆయన మరణించిన భీమయ్య ప్రభుత్వం తరపున అంత్యక్రియల నిమిత్తం10వెల ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ ఆయన వెంట కౌన్సిలర్లు పల్లి కొండ గంగాధర్, రాకేష్ నాయక్, నాయకులు తురగ శ్రీధర్రెడ్డి , కూనరాపు భూమేష్, మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు,వేముల రాము, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ తదితరులు ఉన్నారు గుమ్మం భీమయ్య మరణం పట్ల రైకల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు

## నర్సాపూర్ లో బి ఎస్పీ నూతన కమిటీ ఎన్నిక



**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 30 ప్రజా రిపబ్లిక్ న్యూస్**



బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బేహెంజి కుమారి మాయావతి గారి ఆదేశాల మేరకు సెంట్రల్ చీఫ్ కోఆర్డినేటర్ అత్తర్ సింగ్ సార్ గారి సూచనలతో మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ అన్నగారి సూచనలతో జోన్ 3 చీఫ్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడబట్ల ఈశ్వర్ అన్నా మరియు రాష్ట్ర సెక్రెట్రి జోన్ ఇంచార్జి లింగం పల్లి యాదన్నా గార్లు ఆదేశాల తో ఈరోజు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం లో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది మరియు నూతన అసెంబ్లీ కమిటీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో వేయడం జరిగింది అసెంబ్లీ అధ్యక్షులుల్.ఆశిష్. ఉపాధ్యక్షులు పవన్ కుమార్ జనరల్ సెక్రెటరీ రవి గౌడ్...వీరు ఈరోజు నుండి అనగా 30/07/2026 నూతన అసెంబ్లీ నాయకులుగా కొనసాగుతారు ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గ పార్లమెంట్ ఇంచార్జి పీపడ్ పల్లి మోహన్ .పాల్గొన్నారు వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సెక్టర్ కమిటీ లు కుడా పూర్తి చేస్తామన్నారు..జిల్లా అధ్యక్షులు ఎర్ర శంకర్ .జిల్లా ఉపాధ్యక్షులు ఎ. భాస్కర్ జిల్లా జనరల్ సెక్రటరీ మమ్మద్ వాజీద్ . జిల్లా ట్రెజరర్.. ఆనంద్ గజ్వెల్ అసెంబ్లీ అధ్యక్షులు చంద్రం...జిల్లా నాయకులు బాలాజీ.. తతిదార్లు పాల్గొన్నారు..

# ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నివేదికను అందజేసిన కమిటీ

**కూరగాయల సాగును ప్రోత్సహించండి**

**సెంట్రలైజ్డ్ కిచెన్స్ పరిసర ప్రాంతాల్లో దృష్టి పెట్టండి**

**ఆర్గానిక్ సాగు దిశగా రైతులకు అవగాహన కల్పించండి**

**నిపుణుల కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై 30,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ




సూచించింది. గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొంది. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపింది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్పిం÷-రక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించింది. పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందించి? పశు గ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలంది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో డైరీ యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును పర్యవేక్షించేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, సాగునీరు, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలను పరిరక్షించేందుకు రూపొందించిన రాష్ట్ర స్థాయి సమగ్ర కార్యాచరణ నివేదికను నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గురువారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి బోధి సెంటర్ లో అందజేశారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, వ్యవసాయ శాఖ సీనియర్ అధికారులు కృపాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం మీడియా సెంటర్ లో నిపుణుల కమిటీ ఛైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో ఏర్పడే సవాళ్లను ముందుగానే అంచనా వేసి, వివిధ శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. రైతులకు నష్టం తగ్గించేలా నీటి వినియోగంలో పొదుపు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, నాణ్యమైన విత్తనాల అందుబాటు, పశుగ్రాస భద్రత, ఉద్యాన పంటల విస్తరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు వంటి అంశాలకు నివేదికలో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

### జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్




**నంద్యాల బ్యూరో, జూలై 30 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గురువారం ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించారు. కార్యాలయ ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, పరిశుభ్రమైన వాతావరణంతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ పరిపాలన, రీ-సర్వే పెండింగ్ అంశాలు, ప్రజలకు అందిస్తున్న సేవల పురోగతిపై ఆత్మకూరు ఆర్డీవో, ఆత్మకూరు తహసీల్దార్, కొత్తపల్లి తహసీల్దార్, డీఐఓఎస్ ఆత్మకూరు తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన సేవా ప్రమాణాల గడువులోనే పరిష్కరించాలని సూచించారు. బియాండ్ ఎస్ఎల్ఏ కేసులు ఏవీ ఉండకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రీ-సర్వే పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు..ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో వెంకటశివ, సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సున్నిపెంటలో 31న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ



**నంద్యాల బ్యూరో, జులై 30( రిపబ్లిక్ న్యూస్)'**
జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా 31వ తేదీన శ్రీశైలం నియోజకవర్గంలోని సున్నిపెంటలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణవేణి (రెడ్డివారి) కల్యాణ మండపంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని శ్రీశైల మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

# నేత్రదానంతో పలువురికి ఆదర్శనీయంగా పుణ్యమూర్తి





**నంద్యాల జూలై 30 (రిపబ్లిక్ న్యూస్) :**
సుమారు డెబ్భై ఐదు సంవత్సరాల వయస్సు గల పుణ్యమూర్తి శాంబశివరావు మరణానంతరం నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపేలా గొప్ప మానవతా సేవకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆనంద్ గురూజీ కొనియాడారు పుణ్యమూర్తి సాంబశివరావు మరణానంతరం ఆయన కుమారులు పుణ్యమూర్తి శ్రీకాంత్, పుణ్యమూర్తి శంకర్, పుణ్యమూర్తి చంద్రమోహన్ కలిసి ఈ విషయాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ కండే ఆనంద్ గురుజీకి సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన కండే ఆనంద్ గురుజీ ఈ సమాచారాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరికి తెలియజేశారు. ఆయన చొరవతో కర్నూలు ఐ బ్యాంక్ వారు సంఘటన స్థలానికి చేరుకుని టెక్నీషియన్ ప్రదీప్ నేతృత్వంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు పంపించారు. కండే ఆనంద్ గురుజీ మాట్లాడుతూ "మరణించిన తర్వాత కూడా ఇంకొకరి జీవితానికి వెలుగు నింపడం కన్నా గొప్ప దానం లేదు. శాంబశివరావు గారి కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకం. ప్రతి కుటుంబం ఇలాంటి సేవాభావంతో ముందుకు వచ్చి నేత్రదానం, అవయవదానంపై అవగాహన పెంపొందించాలి" అని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు శాంబశివరావు గారి కుటుంబ సభ్యుల సేవాభావాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారి నిర్ణయం అనేక మందికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. "నేత్రదానం మహాదానం. మన మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగు నింపే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉంది. ప్రతి కుటుంబం ముందుకు రావాలి" అని రెడ్ క్రాస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సందేశం సమాజానికి నిజమైన మానవతా విలువలను గుర్తు చేస్తుందన్నారు

# జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

### ఆగస్టు 1 నుంచి 13 వరకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




**నంద్యాల బ్యూరో, జూలై 30 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో భాగంగా నిర్వహించనున్న కెపాసిటీ బిల్డింగ్ ల శిక్షణ కార్యక్రమాలను అధికారులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని జిల్లాకు సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం ప్లానింగ్ శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్ విజయవాడ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 13 వరకు నిర్వహించనున్న కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులకు గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ , గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్, గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన గణాంకాల సేకరణ, విశ్లేషణ, ప్రణాళికల రూపకల్పనలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవా రంగాలకు సంబంధించిన అంశాలపై పెహల్ ఇండియా ఫౌండేషన్ నుంచి ఐదుగురు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 1న జిల్లా ప్రొఫైల్ రూపకల్పనపై ప్రత్యేక శిక్షణ, ఆగస్టు 5, 6 తేదీల్లో జిల్లా స్థాయి అధికారులకు పూర్తి స్థాయి శిక్షణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు ప్లానింగ్ శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 1 నుంచి 13 వరకు నిర్వహించనున్న కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, శిక్షణ అనంతరం జిల్లా అధికారుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, జిల్లాలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు అధికారులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు




**నంద్యాల, జులై 30 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నంద్యాల మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ( డిసిపిఓ) స్వప్న ప్రియదర్శిని, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి జడ్జి వెంకట శేషాద్రి, సీఐ గౌతమి, అడ్వకేట్లు, మహిళా పోలీసులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( డిసిపియు) సిబ్బంది, చైల్డ్ హెల్ప్‌లైన్ (సిహెచ్ఎల్-1098) సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, యువతను లక్ష్యంగా చేసుకుని జరిగే మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. ఉద్యోగాలు, విద్య, వివాహాల పేరుతో మోసగించి అక్రమ రవాణాకు పాల్పడే ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చే పరిచయాలను గుడ్డిగా నమ్మకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక దాడులు, సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్1098కు సమాచారం అందించాలని కోరారు. మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే సమాజాన్ని సురక్షితంగా ఉంచగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ మానవ అక్రమ రవాణా నివారణకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## నంద్యాల శ్రీ త్యాగరాజ స్వామి దేవస్థానం నందు

# వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు..!




**నంద్యాల ప్రతినిధి. జులై 29.( రిపబ్లిక్ న్యూస్) :**
పట్టణంలోని శ్రీ త్యాగరాజ స్వామి దేవస్థానం నందు ఆషాఢ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) వేడుకలు అత్యంత వైభవంగా మరియు ఆధ్యాత్మిక శోభతో జరిగాయి. నాయి బ్రాహ్మణ బంధుమిత్రులు మరియు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురుదేవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు, కాకడ హారతి, మంగళ స్నానాలు మరియు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి రంగురంగుల పుష్పాలు, పండ్లతో ఎంతో నయనానందకరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఊడుమాల్పూరం మళ్ళుగాల్ల సుబ్బరాయుడు గురు పౌర్ణమి విశిష్టత గురించి మాట్లాడుతూ గురు పౌర్ణమి అనేది మన జీవితాల్లో అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపే గురువులను పూజించే అత్యంత పవిత్రమైన రోజు. (వ్యాస పూర్ణిమ)ఈ రోజును 'వ్యాస పూర్ణిమ' అని కూడా పిలుస్తారు. మహాభారతం, అష్టాదశ పురాణాలను రచించిన వేదవ్యాస మహర్షి ఈ రోజే జన్మించారు. మానవాళి శ్రేయస్సు కోసం వేదాలను నాలుగు భాగాలుగా విభజించిన పరమ గురువు ఆయనే. అందుకే ఈ రోజున వ్యాస మహర్షిని పూజించడం అత్యంత శ్రేష్ఠం అని తెలిపారు.అదేవిధంగా ఆలయంలో పలు వివాహాది శుభకార్యములు కొరకు నిర్మిస్తున్నటువంటి షెడ్డు నిర్మాణానికి మరియు అయ్యవారికి వసతి గృహ నిర్మాణానికి నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులు, భక్తులు పెద్ద సంఖ్యలో తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు

# మహానందిలో ఘనంగా వరుణ యాగం




**మహానంది జూలై 30 (రిపబ్లిక్ న్యూస్):-**
వర్షాలు బాగా కురవాలని మహానంది పుణ్యక్షేత్రంలో వరుణ యాగం నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డిచే వేదపండితులు రవిశంకర్ అవధాని,ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ,పండితులు, అర్చకుల బృందం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణ ధారణ, కలశస్థాపన, వరుణ సూక్త పారాయణములు, నిర్వహించారు. అనంతరం లోపలి కోనేరులో జపాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న వర్షాబావ పరిస్థితులు తొలగి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఈ మూడు రోజులపాటు మహానంది క్షేత్రంలో వరుణ యాగాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com